PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

మంగళవారం 27-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 146 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా, మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083


## శుభాంశు శుక్లాకు అశోక చక్ర..!



భారత వ్యోమగామి శుభాంశు శుక్లా కు భారత సైనిక పురస్కారం అశోక చక్ర ను ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ నెల 26న దిల్లీలో జరగనున్న గణతంత్ర వేడుకల్లో ఈ అవార్డు ప్రదానం చేయనున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి వెళ్లిన తొలి భారతీయ వ్యోమగామిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించిన నేపథ్యంలో భారత ప్రభుత్వం శుక్లాకు ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు తెలుస్తోంది. పేజి 2లో ▶

## వాయుకాలుష్యం.. కోట్లాదిమందిపై భారం: రాహుల్ గాంధీ



వాయు కాలుష్యం సమస్య కారణంగా ప్రజలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యంగా చిన్నారులు, వయోవృద్ధుల పరిస్థితి దారుణంగా ఉందని చెప్పారు. ఈ సంక్షభాన్ని విస్మరించకూడదని, మార్పు దిశగా మొదటి అడుగు మన గళాన్ని వినిపించడమేనని తెలిపారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టారు."వాయు కాలుష్యం కారణంగా ఆరోగ్యం, ఆర్థిక రూపంలో ప్రజలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు. పేజి 2లో ▶

# అనంతపురం ప్రజల శ్రమకు మోదీ అభినందనలు



- వర్షపాతం తక్కువగా ఉన్నా, నిరాశ చెందకుండా స్థానిక ప్రజలే స్వయంగా 10కి పైగా జలాశయాలను పునరుద్ధరించుకోవడం ఒక గొప్ప పాఠం.
- పర్యావరణ హితంగా 7 వేలకు పైగా మొక్కలు నాటడం ద్వారా వారు రాబోయే తరాలకు మంచి పునాది వేస్తున్నారు.
- మన స్టార్టప్‌లు, పరిశ్రమలు కేవలం వస్తువులను తయారు చేయడం మాత్రమే కాకుండా, 'నాణ్యత'లో ప్రపంచానికి బెంచ్‌మార్క్‌గా నిలవాలని ప్రధాని పిలుపునిచ్చారు.
- వస్త్రాలు, టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ ఇలా ఏ రంగమైనా "Zero Defect" లక్ష్యంగా ఉండాలని సూచించారు.

2లో

## భూములకు శాశ్వత చట్ట భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొంగులేటి



'భూభారతి' చట్టం: గత ప్రభుత్వ హయాంలో 'ధరణి' పోర్టల్ వల్ల తలెత్తిన చిక్కుముడులను తొలగించి, రైతులకు సులభతరమైన సేవలు అందించడమే ఈ కొత్త చట్టం లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

పాతకాలపు గొలుసులు, టేపుల పద్ధతికి స్వస్తి పలికారు.

సెంటీమీటర్ల తేడాతో ఖచ్చితమైన కొలతలు ఇచ్చేలా 600 రోవర్స్ సాంకేతికతను వాడుతున్నారు.

ఖమ్మం కార్పొరేషన్: భూములకు సంబంధించి ప్రతి అంగుళాన్ని డిజిటలైజేషన్ చేసి, యజమానులకు శాశ్వత యాజమాన్య భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 'ధరణి పోర్టల్'ద్వారా సృష్టించిన చిక్కుముడులను సవరిస్తూ.. రైతులకు చుట్టంలా ఉండేలా 'భూభారతి'చట్టాన్ని అమల్లోకి తెచ్చామన్నారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ (ఐడీఓసీ)లో శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఆయన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గతంలోని టేపులు, గొలుసుల పద్ధతులకు స్వస్తి పలికి, సెంటీమీటర్ల తేడాతో ఖచ్చితత్వం వచ్చేలా రోవర్స్ సాంకేతికతను ఉపయోగిస్తున్నాం. ఇప్పటికే 600 రోవర్లను కొనుగోలు చేసి జిల్లాలకు పంపిణీ చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన 5,500 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను మండలాల వారీగా భూ విస్తీర్ణం ప్రాతిపదికన కేటాయించా" అని వివరించారు. ఖమ్మం జిల్లాలో రెండో విడతలో అర్హత సాధించిన 47 మందికి నియామక పత్రాలు అందజేశామని, వీరంతా పారదర్శకతతో పనిచేయాలని సూచించారు. ధరణిలో జరిగిన లోపాలపై ఇప్పటికే సిరిసిల్ల, సిద్ధిపేట జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ పూర్తి చేశామని, ఆ నివేదికలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి తెలిపారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన 31 జిల్లాల్లోనూ ఆడిట్ నిర్వహిస్తామన్నారు.

పేజి 2లో

'రైజింగ్ తెలంగాణ-2047'లో

# కొత్త లక్ష్యాలు

### 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

మేకార్తి దినపత్రిక 'రైజింగ్ తెలంగాణ-2047'లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. ఇవాళ సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. కేంద్రం నిర్దేశించుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యంలో భాగంగా తెలంగాణ 2047 నాటికి త్రి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే మహత్తర లక్ష్యాన్ని పెట్టుకుందని చెప్పారు. ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి సమతుల్య పాలన అందిస్తుందని వెల్లడించారు. వరి ఉత్పత్తిలో తెలంగాణ.. దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని కొనియాడారు. ఇప్పటి వరకు రూ. 20,617 కోట్లతో సుమారు 26 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణ విముక్తి కల్పించిందన్నారు. సన్నధాన్యం పండించే రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ అందించడం, ధరణి సమస్యలను పరిష్కరిస్తూ రైతులకు అనుకూలమైన భూభారతి చట్టాన్ని తీసుకు రావడం విప్లవాత్మక మార్పులని గవర్నర్ పేర్కొన్నారు.



#### మహిళా సాధికారత, యువతకు ఉపాధి

మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో 'ఇందిరా మహిళా శక్తి' పథకం ద్వారా రూ.40 వేల కోట్లు బ్యాంకులకు అనుసంధానం కల్పించడం గొప్ప విషయమని గవర్నర్ అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని చెప్పారు. 62,749 ఉద్యోగ నియామకాలు పూర్తి చేసి యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవనం, మెట్రో రెండో దశ వంటి ప్రాజెక్టులు హైదరాబాద్ రూపురేఖలను మారుస్తాయని గవర్నర్ ధీమా వ్యక్తం చేశారు. శాంతిభద్రతల విషయంలో 'ఇండియా జస్టిస్ రిపోర్ట్–2025'లో తెలంగాణ పోలీస్ దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచిందన్నారు.



## సైట్ విజిట్ నిబంధన పెట్టిన అన్ని టెండర్లూ రద్దు చేయాలి: హరీశ్‌రావు



- నిబంధనల మార్పు: 2025 మే నెలలో తీసుకొచ్చిన 'సైట్ విజిట్ సర్టిఫికెట్ల నిబంధన కేవలం ముఖ్యమంత్రి బంధువులకు (సృజన్ రెడ్డి, శోధా కన్‌స్ట్రక్షన్) లబ్ధి చేకూర్చడానికేనని హరీశ్‌రావు ఆరోపించారు.
- పక్షపాతం: కావాల్సిన కంపెనీలకే సర్టిఫికెట్లు ఇస్తూ, జీసీసీ , మహాలక్ష్మ వంటి ఇతర కంపెనీలను టెండర్ల ప్రక్రియ నుంచి తప్పించారని పేర్కొన్నారు.
- టెండర్ల పద్ధతి: ప్రతి టెండర్‌లోనూ 'ప్లస్ టెన్ల పద్ధతిని అనుసరిస్తూ అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు.

2లో

## ప్రియుడి కుటుంబంపై పెట్రోల్ పోసి..



గుంటూరు: ప్రియుడి కుటుంబంపై పెట్రోల్ పోసే క్రమంలో మంటల్లో చిక్కుకున్న మహిళ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందింది. ప్రియుడిపై కోపంతో అతని కుటుంబ సభ్యులపై ఓ మహిళ పెట్రోలు పోసి నిప్పంటించిన ఘటన గుంటూరు జిల్లా చేబ్రోలు మండలంలోని సుద్దపల్లిలో శనివారం రాత్రి కలకలం రేపింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. సుద్దపల్లికి చెందిన మల్లేష్‌కు తెనాలికి చెందిన దుర్గ అనే మహిళతో కొంతకాలంగా వివాహేతర సంబంధం ఉంది. అప్పటికే దుర్గకు వివాహమై ఒక కుమారుడు ఉన్నాడు. ఈ క్రమంలో కొద్దిరోజులుగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి.

## కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని దోచుకున్నారు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



- దోపిడీ ఆరోపణలు: గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుందని, ఆ దోపిడీ సొమ్ము పంచుకోవడంలో వచ్చిన విభేదాల వల్లే కేసీఆర్ కుటుంబం విచ్ఛిన్నమైందని సంచలన ఆరోపణ చేశారు.
- సింగరేణి అంశం: కొత్తగూడెం కేంద్రంగా మాట్లాడుతూ.. సింగరేణి సంస్థను గతంలో బీఆర్ఎస్ దోచుకుంటే, ఇప్పుడు కాంగ్రెస్ అదే బాటలో పయనిస్తోందని విమర్శించారు.

2లో

## నాంపల్లి అగ్నిప్రమాదం..



2లో

## అరసవల్లికి పోటెత్తిన భక్తజనం.. రద్దీ నియంత్రణకు అధికారుల కీలక నిర్ణయం



అరసవల్లి: రథసప్తమి సందర్భంగా అరసవల్లిలోని ఆదిత్యుని ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తుల రద్దీ విపరీతంగా ఉండటంతో జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. టికెట్ల విక్రయం నిలిపివేసింది. ఇప్పటికే జారీ చేసిన అన్నిరకాల పాస్‌లను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది.

## డీఎస్పీ అంత్యక్రియలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్...

మేకార్తి దినపత్రిక,



కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలో రిటైర్డ్ డిఎస్పి లక్ష్మీనారాయణ అంత్య క్రియల్లో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్ పాల్గొన్నారు.ఆయన కుమారుడైన ఆర్టిఏ అధికారి యశ్వంత్ ను పరామర్శించారు. అంత్యక్రియలో పెరిక సంఘం అధ్యక్షుడు మర్రి శేఖర్. పోశయ్య. నర్సింలు. నల్లపు శ్రీనివాస్. కుంచాల శేఖర్. పిన్నెం రామచంద్రం. కుంచాల సత్యం. రమేష్ రాజేందర్ నర్సింగ్ రావు. తోపాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## కామారెడ్డి మండల సమైక్య గ్రామ సంఘ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమం..



మేకార్తి దినపత్రిక,
కామారెడ్డి మండల సమైక్య ఆఫీస్ నందు అధ్యక్షుడు గోదావరి అధ్యక్షతన స్టేట్ సిఆర్పిల తో రెండవ రోజు శిక్షణా కార్యక్రమం పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమైక్య పాలకవర్గం ఈసీ సభ్యులు డిపిఎం సురేష్ కుమార్ జాతీయ ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీలు విశ్వనాథం, గంగారెడ్డి, శ్రీనివాస్, సమైక్య సిబ్బంది లత, సవిత పర్యవేక్షణ సిబ్బంది లావణ్య పాల్గొనడం జరిగింది.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం..

- సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసిన జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్స్
- ఉదయం 9 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించనున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఐఎఎస్.
- ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

మేకార్తి దినపత్రిక,





77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయడం జరిగిందని, గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరేడ్ గ్రౌండ్స్‌లో జాగిలాలతో, బాంబ్ స్క్వాడ్ల బృందాలతో తనిఖీలు చేయిస్తూ.., అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఐఎఎస్. ప్రధాన అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించనున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

## దశదినకర్మ లో పూలమాల వేసి నివాళులు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక,



నారాయణఖేడ్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన ఆప్తుడు జహీరాబాద్ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వినోద్ పటేల్ గారి తండ్రి వెంకటరావు పటేల్ గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గోని ఈరోజు వారి స్వగ్రామం రుద్రారం లో వెంకట్రావు పటేల్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు తెలిపి వారి కుటుంబ సభ్యులను మనోధైర్యాన్ని చెప్పి వారి జ్ఞాపకాలను ఎప్పటికీ మరువలేనివి అని తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి గారు . వారి వెంట పండరీ రెడ్డి మాజీ ఎంపిటిసి. డోవుర్ సంగన్న న్యాయవాది. సర్పంచ్ శ్యామయ్య.చంద్రకాంత్ .బీ రాజు. తదితరులు పాల్గొన్నారు

## నాంపల్లి అగ్నిప్రమాదం.. పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: నాంపల్లి ఫర్నిచర్ దుకాణంలో అగ్ని ప్రమాద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరో వైపు భవన యజమాని సతీశ్ బచాస్‌ను అబిడ్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిన్న మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో ఐదుగురు మృతి చెందిన విషయం తెలిసిందే.

అగ్ని ప్రమాద ఘటన అత్యంత దురదృష్టకరమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఐదుగరు మరణించడం బాధాకరమన్నారు. ఫర్నిచర్ దుకాణం యజమాని నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.

అగ్ని ప్రమాదంపై హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా జీహెచ్ఎంసీ, పోలీస్, రెవెన్యూ, హైడ్రా అధికారులు సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని భవనాలు ఉంటే ఫిర్యాదు చేయాలని కోరారు

## అరసవల్లికి పోటెత్తిన భక్తజనం.. రద్దీ నియంత్రణకు అధికారుల కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

భక్తుల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. రద్దీని క్రమబద్ధీకరించి భక్తులందరికీ దర్శనం అవకాశం కల్పిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అన్ని క్యూలైన్లలో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్నందున వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు చిన్నపిల్లలు స్వామివారి దర్శనానికి ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని దోచుకున్నారు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

కొత్తగూడెం (సింగరేణి): మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని దోచుకున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన భాజపా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. "దోచుకున్నది పంచుకోవడంలో ఏర్పడిన విభేదాల కారణంగానే కేసీఆర్ కుటంబం విచ్ఛిన్నమైంది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ దూప్ ఫైట్లు నిర్వహించుకుంటున్నాయి. సింగరేణి సంస్థను గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటోంది. డబ్బు కోసం పార్టీలు మారుస్తూ రాజ్యాంగానికి తూట్లు పట్టిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని" అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో భాజపా అభ్యర్థులు పోటీ చేయాలని ఆ పార్టీ నిర్ణయించిందన్నారు. క్షత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి కాషాయం జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ప్రియుడి కుటుంబంపై పెట్రోల్ పోసి..

మొదటి పేజీ తరువాయి

దీనిపై శనివారం తెనాలిలో పంచాయితీ పెట్టారు. దీంతో కోపం పెంచుకున్న దుర్గ సుద్దపల్లికి చేరుకుని.. మల్లేష్ భార్యతో వాగ్వాదానికి దిగారు. ఆమెపై, కుమారుడిపై, మల్లేష్ తల్లిపై పెట్రోల్ పోసి.. తెనాలిలో ఉన్న మల్లేష్‌కు ఫోన్ చేసి బెదిరిస్తూ నిప్పంటించారు. ఈ క్రమంలో దుర్గ శరీరంపైనా పెట్రోలు పడడంతో ఆమెకూ నిప్పంటుకుంది. మంటలను అదుపుచేసేందుకు వచ్చిన ఆరుగురు స్థానికులకూ గాయాలయ్యాయి. బాధితులందరినీ గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ దుర్గ మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు.

## సైట్ విజిట్ నిబంధన పెట్టిన అన్ని టెండర్లూ రద్దు చేయాలి: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన 40 ఏళ్ల అనుభవాన్ని ఉపయోగించి సీఎం రేవంత్‌ను బొగ్గు కుంభకోణం నుంచి బయటపడేసేందుకు యత్నించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు (ఝుతీఅంష్ట్ర త్ఖుశీ) విమర్శించారు. ఈ స్కామ్‌ను బయటపెట్టిన తమ పార్టీపై బురద జల్లుతున్నారన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్ మాట్లాడారు.

"2025 మేలో సైట్ సర్టిఫికెట్ నిబంధన వచ్చింది. దీని తొలి లబ్ధిదారు సీఎం బంధువు, శోధా కన్‌స్ట్రక్షన్ యజమాని సృజన్‌రెడ్డి. ఆ తర్వాత అన్ని టెండర్లకు సైట్ విజిట్ నిబంధన పెట్టారు. ప్రతి టెండర్‌కు ప్లస్ టెన్ పద్ధతి ఫాలో అయ్యారు. స్కామ్‌లు జరగలేదని నమ్మించేందుకు భట్టి విక్రమార్క ప్రయత్నిస్తున్నారు. నైనీ కోల్ బ్లాక్ ఒక్కటే కాదు.. పారదర్శకత, నిజాయతీ ఉంటే సైట్ విజిట్ నిబంధన పెట్టిన అన్ని టెండర్లూ రద్దు చేయాలి. 2025 మే నుంచి ఎన్ని టెండర్లు పిలిచారు.. ఎంతమందికి సర్టిఫికెట్ ఇచ్చారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. తమకు సైట్ విజిట్ సర్టిఫికెట్లు ఇవ్వట్లేదని.. కావాల్సిన వారికే ఇచ్చారని జీసీసీ, మహాలక్ష్మ వంటి అనేక కంపెనీలు ఫిర్యాదు చేశాయి. నా వద్ద ఫొటోలు, వీడియోలు, మెయిల్స్ ఉన్నాయి. విచారణకు ఆదేశిస్తే ఆధారాలు ఇస్తా. సమయం వచ్చినప్పుడు అవన్నీ బయటపెడతా" అని హరీశ్‌రావు అన్నారు.

## అనంతపురం ప్రజల శ్రమకు మోదీ అభినందనలు

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లోని కరవు ప్రాంతమైన అనంతపురంలో నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కోవడానికి అక్కడి ప్రజలు చేపడుతున్న చర్యలను ప్రధాని మోదీ ప్రశంసించారు. అక్కడ వర్షపాతం సరిగా లేకపోవడం వల్ల స్థానికులు తీవ్ర నీటి కోరతను ఎదుర్కొంటారని మోదీ అన్నారు. ఆ సమస్యను పరిష్కరించడానికి అక్కడి ప్రజలు స్వయంగా జలాశయాలను పునరుద్ధరించడానికి ముందుకు వచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో ఇప్పటి వరకు 10కి పైగా జలాశయాలను పునరుద్ధరించారని.. 7 వేలకు పైగా చెట్లను నాటారని పేర్కొన్నారు. ఆదివారం మన్‌కీ బాత్ 130వ కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. ఈ విషయాన్ని ప్రస్తావించారు.

**మన ఉత్పత్తుల నాణ్యత అత్యుత్తమంగా ఉండాలి..**

భారతీయ పరిశ్రమలు, స్టార్టప్‌లు తమ వస్తువుల తయారీలో నాణ్యతపై దృష్టి సారించాలని ప్రధాని పేర్కొన్నారు. నాణ్యతను ఒక బెంచ్‌మార్క్‌లా చేసేందుకు సంకల్పించాలని పిలుపునిచ్చారు. భారతీయ ఉత్పత్తులు టాప్ క్వాలిటీకి పర్యాయపదంగా మారాలని సూచించారు. లోపాలు లేని వస్తువులను తయారు చేయాలని పరిశ్రమలను కోరారు. వస్త్రాలు, టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, ప్యాకేజింగ్.. ఇలా మనం తయారు చేసే ఏ వస్తువైనా ఉత్తమంగా ఉండేలా చూడాలన్నారు. యువతకు అన్ని రంగాల్లో ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ప్రపంచ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటోందన్నారు. భారత్‌లో పెద్ద సంఖ్యలో స్టార్టప్‌లతో లక్షలమంది యువతకు ఉద్యోగావకాశాలు వస్తున్నాయన్నారు.

**మన కుటుంబ వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శం**

మన కుటుంబ వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శమని ప్రధాని పేర్కొన్నారు. మన కుటుంబ వ్యవస్థలను విదేశీయులు గౌరవిస్తారన్నారు. ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్‌ను ఆదర్శంగా తీసుకొని యూఏఈ ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటున్నట్లు ఆ దేశాధ్యక్షుడు పేర్కొన్నట్లు ప్రధాని వెల్లడించారు. 2026 సంవత్సరాన్ని యూఏఈ 'కుటుంబ సంవత్సరం'గా నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ తనకు చెప్పారన్నారు.

## వాయుకాలుష్యం.. కోట్లాదిమందిపై భారం: రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి

కోట్లాది మంది సామాన్య పౌరులు రోజూ ఈ భారాన్ని మోస్తున్నారు. ప్రజల జీవనోపాధి దెబ్బతింటోంది. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, రోజువారీ కూలీలపై తీవ్ర ప్రభావం పడుతోంది" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. వాయు కాలుష్యం ఎలా ప్రభావితం చేసిందో ప్రజలు తమ అనుభవాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల గొంతుకను వినిపించడం తన కర్తవ్యమని చెప్పారు.

పద్మ అవార్డులు ప్రకటించిన కేంద్రం

దిల్లీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు ఇటీవల తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. దేశ రాజధానికి ఊపిరి పోయడానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఇందులో భాగంగా కేంద్రంతో పాటు దిల్లీ ప్రభుత్వానికి స్పష్టమైన గడువు విధించింది. వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) సూచించిన సిఫార్సులను ఎలా అమలు చేస్తారో చెబుతూ.. రాబోయే 4 వారాల్లోగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది.

## శుభాంశు శుక్లాకు అశోక చక్ర..!

మొదటి పేజీ తరువాయి

అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.గతేడాది నిర్వహించిన యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా విజయవంతంగా అంతరిక్ష యాత్ర పూర్తి చేసిన విషయం తెలిసిందే. యాక్సియం-4 మిషన్ లో భాగంగా పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియెస్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ)లతో కలిసి ఐఎస్ఎస్‌కు వెళ్లిన శుభాంశు.. అంతరిక్షంలో అనేక ప్రయోగాలు చేశారు. ఖగోళంలోని జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టంపై అధ్యయనం చేశారు. ఖగోళంలో మానవ జీర్ణ వ్యవస్థ ఎలా పనిచేస్తుందన్న అంశంపై ఒక వీడియోను చిత్రీకరించారు. అంతరిక్షంలో వ్యోమగాముల మానసిక ఆరోగ్యంపై సైతం అధ్యయనం చేశారు.

## నిజరూపం తేజోమయం..

మొదటి పేజీ తరువాయి

అర్ధరాత్రి 12.30 గంటలకు దేవస్థానంలో ఆరంభమైన మహాక్షరాభిషేక సేవ నయనానందకరంగా సాగింది.

కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులు

మాఘశుద్ధ సప్తమి రోజున అశేష భక్తజనుల కోలాహలం మధ్య సూర్యనారాయణస్వామి దేవస్థానంలో శనివారం అర్ధరాత్రి నుంచే వేడుకలు ప్రారంభమయ్యాయి. భానుడి నిజరూపం దర్శనంతో భక్తులు పులకించిపోయారు. ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, ఇప్పిలి నగేష్‌శర్మ నిర్వహణలో అర్చకులు వేదమంత్రాలు, మంగళవాయ్యిదాల నడుమ క్షరాభిషేకాన్ని కనుల పండువగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు.

## క్యాన్సర్‌పై యుద్ధంలో అలుపెరగని దత్తాత్రేయుడు.. మన పద్మభూషణుడు

క్యాన్సర్ అంటే మరణశాసనం కాదు.. అది జయించదగిన జబ్బు అని ప్రపంచానికి చాటారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ.. ఎందరికో పునర్జన్మనిచ్చారు. మన దేశ మాజీ ప్రధానుల నుంచి అమెరికా అధ్యక్షుల వరకు అందరికీ ఆత్మీయ వైద్యుడిగా పేరుగాంచారు. ఆయనే డాక్టర్ నోరి దత్తాత్రేయుడు . ఆయన సేవల్ని గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది.

కృష్ణా జిల్లా మంటాడలో ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబంలో దత్తాత్రేయుడు జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం మచిలీపట్నంలో సాగింది. కర్నూలు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్, హైదరాబాద్ ఉస్మానియాలో ఎండీ చేశారు. ఆ సమయంలోనే క్యాన్సర్‌ను అంతం చేయాలనే గట్టి సంకల్పాన్ని గుండెల్లో నింపుకొన్నారు. కేవలం 8 డాలర్లతో అమెరికా గడ్డపై అడుగుపెట్టారు. ఈనాడు ప్రపంచం గర్వించే



స్థాయికి చేరుకున్నారు.

వైద్య ప్రపంచంలో డాక్టర్ నోరి పేరు వినగానే గుర్తొచ్చేది బ్రాకీ థెరపీ. అప్పట్లో క్యాన్సర్ చికిత్స అంటే శరీరమంతా రేడియేషన్ ఇచ్చే వారు. కానీ, డాక్టర్ నోరీ క్యాన్సర్ ఉన్న కణతి దగ్గరే రేడియో ధర్మిక పదార్థాలను ఉంచి చికిత్స చేసే వినూత్న పద్ధతిని ప్రపంచానికి పరిచయం చేశారు. ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్ చికిత్సలో ఆయన తీసుకొచ్చిన మార్పులు లక్షలాది మంది ప్రాణాలను కాపాడాయి. కంప్యూటర్ ఎయిడెడ్ బ్రాకీ థెరపీ విధానానికి ఆయన్నే ఆద్యుడిగా పిలుస్తారు. ఎన్ని దేశాలు తిరిగినా, ఎన్ని గౌరవాలు పొందినా తన సొంతగడ్డపై ప్రేమను మరిచిపోలేదు. హైదరాబాద్‌లోని ఇండో - అమెరికన్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి స్థాపనలో ఆయన కృషి వెలకట్టలేనిది.

అమరావతిలో ప్రపంచస్థాయి క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి నోరి దత్తాత్రేయుడు అంకురార్పణ చేశారు. మారుమూల గ్రామాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తూ పేదవారికి అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉంచడమే తన లక్ష్యమని ఆయన నిరూపించారు. ప్రస్తుత కాలంలో క్యాన్సర్ చికిత్సలో వస్తున్న మార్పులపై డాక్టర్ నోరి మరింత చురుగ్గా పనిచేస్తున్నారు. ఏఐ సాయంతో క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తించే సాంకేతికతను భారత్‌కు తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటీవల ఏపీ ప్రభుత్వానికి వైద్య ఆరోగ్య రంగంలో ప్రత్యేక సలహాదారుగా వ్యవహరిస్తూ.. ప్రతి జిల్లాలో క్యాన్సర్ కేర్ సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు..

మేకార్తి దినపత్రిక జనవరి 26 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల మండల కేంద్రం 11వ అంగన్వాడి కేంద్రంలో గణతంత్ర వేడుకలు అంగన్వాడీ టీచర్ తాటిపాముల కృష్ణవేణి ఆధ్వర్యంలో కమ్యూనిటీ మెంబర్స్ మరియు పేరెంట్స్, తల్లులు,పిల్లలతో ఘనంగా నిర్వహించడం జరిగినది.. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెంబర్స్ అయినా ఎక్స్ మినిస్టర్ కీర్తిశేషులు నిమ్మ రాజిరెడ్డి కోడలు నిమ్మ అనిత శ్రీనివాస్ రెడ్డి మనుమడు నిమ్మ నిఖిల్ రెడ్డి, మరియు రామగల సంధ్య -బాబు, గుస్కా వాసంతి అంగన్వాడి సెంటర్ కు ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. ఇందులో భాగంగా ఆటలు ఆడిన తల్లులకు మరియు పిల్లలకు రామగల్ల సంధ్య బాబు గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం జరిగినది. పిల్లలు మ్యూజికల్ చైర్ లో మొదటి విజేతగా గణపురం రుద్వేద్ రెండవ విజేతగా చింతల హాన్విక, రన్నింగ్ పోటీలో మొదటి విజేతగా పాకాల అనన్య రెండవ విజేతగా తుమ్మలపల్లి మోక్ష గెలుపొందారు. తల్లులకు పెట్టిన మ్యూజికల్ చైర్ గేమ్ లో మొదటి విజేతగా బూరుగు కావ్య రెండవ విజేతగా అవుశేర్ల భవ్య, అలాగే లెమన్ స్పూన్ గేమ్ లో మొదటి విజేతగా అవుశేర్ల భవ్య, రెండవ విజేతగా గునిగంటి రేణుక గెలుపొందడం



జరిగినది. అలాగే తల్లులు ఎవరూ కూడా ఓడిపోయామని నిరుత్సాహ పడకూడదని వారికి కూడా సంధ్య బాబు గిఫ్ట్ బాక్సులు మరియు పిల్లలకు పెన్సిల్స్ ఇవ్వడం జరిగింది..నిమ్మ అనిత మాట్లాడుతూ తల్లులు పిల్లలు బాగా ఎంజాయ్ చేస్తూ ఆటల పోటీలలో చురుగ్గా పాల్గొన్నారని ఇలా చేయడం వల్ల ఫిజికల్ గా బాగా యాక్టివ్ గా తయారవుతారని వారు మాట్లాడారు తల్లులకు పేరెంట్స్ కు మరియు పిల్లలకు తానే స్వయంగా స్వీట్లు పండ్లు తీసుకొని వచ్చి అందరికీ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. అంగన్వాడి సెంటర్ కు ఇలా బహుమతులు అందజేసి మరియు స్వీట్స్ పండ్లు పంచిపెట్టిన వారి కుటుంబాలకు కృష్ణవేణి కృతజ్ఞత ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లులు భార్గవి, అనూష,,రశ్మిత,రేణుక, కళ, సుమేర, సమ్రీన్,కావ్య,సర్వరి బేగం, శృతి, స్రవంతి,కరుణ, సుష్మ,పూజ, నికిత,మౌనిక,భవ్య, మేఘన, హెల్పరు రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్.**

మేకార్తి దినపత్రిక జనవరి 26 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్..,ఐపీఎస్ ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ:



దేశ సార్వభౌమాధికారాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడటంలో ప్రతి పోలీస్ అధికారి అంకితభావంతో పనిచేయాలని , ప్రజల భద్రతే లక్ష్యంగా, శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతికతను జోడించి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.రాజ్యాంగం కల్పించిన హక్కులు మరియు బాధ్యతలను స్మరించుకుంటూ, విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.

**పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలు:**

కార్యాలయంలో జెండా ఆవిష్కరణ అనంతరం, కమిషనర్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ప్రధాన గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. అక్కడ పోలీసు దళాల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హైమవతి ఐఎస్ఐ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలువురు అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ హైమవతి , కమిషనర్ చేత ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ వేడుకల్లో అదనపు డీసీపీ ( ఎ ఆర్) సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు, ఇన్స్పెక్టర్ లు , ఎస్ ఐ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సగౌడ్ జెండా ఆవిష్కరణ**

మేకార్తి దినపత్రిక జనవరి 26 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని నూతన సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సాగౌడ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించారు అనంతరం మహనీయులను స్మరించుకుంటూ వివిధ ప్రైవేట్ పాఠశాల మరియు గవర్నమెంట్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని స్వసంత్రం కోసం పోరాడిన మహనీయుల వేషధారణలో రాలి నిర్వహించా రు మరియు గ్రామపంచాయతీలో గ్రామ సభ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు. మహిళా మండలి సభ్యులు వివిధ పార్టీల నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్**

మేకార్తి దినపత్రిక జనవరి 26గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బిజెపి మండల కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ 77 గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో దేవసాని కృష్ణ డాక్టర్ సత్యనారాయణ కిషన్ రావు ఎక్కలిదేవి చంద్రం శ్రీనివాస చారి సాన బాలయ్య ఇప్పకాయల నారాయణ పాల్గొన్నారు

# ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి

మేకార్తి దినపత్రిక, జనవరి 26 ముస్తాబాద్



ముస్తాబాద్ మండలం చికోడు గ్రామంలో నూతన ట్రాన్స్ఫారంను ప్రారంభించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, గ్రామ సర్పంచ్ బొమ్మనే ఆంజనేయులు, మాజీ సర్పంచ్ రాజయ్య, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు పడిగే ఆంజనేయులు, మల్లారెడ్డి, గూడా రాజిరెడ్డి,గున్నాల రమేష్ హెల్పర్ అశోక్ రైతులు పాల్గొన్నారు

# సిద్ధిపేట వివేకానంద స్కూల్ లో గణతంత్ర వేడుకలు.

మేకర్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జి



స్థానిక భారత్ నగర్ లోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమము లో పాఠశాల ప్రిన్సిపాల్ యాల్ల భాస్కర్ రెడ్డి పిల్లలకు గణతంత్ర దినోత్సవము గూర్చి వివరించారు మరియు ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమములో కరస్పాండెంట్ లిఖిత ఉపాధ్యాయినిలు వాణీశ్రీ,రత్నమాల,కావేరి,దేవిక,భరతమాత,సారిక, ఫిర్దోజ్,మానుష,భారతి పాల్గొన్నారు.

# శ్రీవాణి స్కూల్ ముస్తాబాద్ లో అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మేకార్తి దినపత్రిక , జనవరి 26 ముస్తాబాద్





సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం శ్రీవాణి స్కూల్ ముస్తాబాద్ లో ఈరోజు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల వేషధారణతో అలరించారు ప్రభాతబెరి లో విద్యార్థులు కోలాటంతో అలరించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూలిసార్వభౌమ, ప్రజాస్వామిక, గణతంత్ర రాజ్యంగా భారతదేశానికి మూలాధారమైన రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభదినం నేడు. స్వాతంత్ర్య సమర యోధులను, రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ.. సంవిధాన స్ఫూర్తిని కలకాలం సంరక్షించుకునే ప్రతిజ్ఞ తీసుకుందాం.. దేశ ప్రజలందరికీ 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు ఈ కార్యక్రమం లో డైరెక్టర్ జి శ్రీకాంత్ ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# నర్సాయపల్లి గ్రామంలో గణతంత్ర వేడుకలు:

**- అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ.**

మేకార్తి దినపత్రిక జనవరి 26 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



దేశవ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటుతున్న వేళ, నరసయ్యపల్లి గ్రామంలో అంబేద్కర్ స్టార్చ్ దగ్గర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకం సగర్వంగా ఎగిరింది. భారత రాజ్యాంగ స్ఫూర్తిని చాటుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామస్తుల్లో నూతనోత్సాహాన్ని నింపింది....ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ తలారి సుధాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగం మనకు గర్వకారణమని, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు....గ్రామ సెక్రెటరీ సర్పంచ్ మరియు వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండా ఆవిష్కరించిన డిఈ నర్సింగ్**

మేకార్తి దినపత్రిక జనవరి 26గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని నర్మల ప్రాజెక్ట్ డి ఈ నర్సింగ్ 77 గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఏఈఈ హిమబిందు ఏఈ శ్రీకాంత్ వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ మరియు లష్కర్ లు పాల్గొన్నారు

# ఘనంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం.

హాజరైన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్లా ఐలయ్య బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి..



మేకార్తి, దినపత్రిక జనవరి 26: భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం అగ్నిగుండాల మహోత్సవ కార్యక్రమం యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్లా ఐలయ్య బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, కుందారం జయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి జాతర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో భగవంతుని దర్శించుకొని మొక్కులు తీర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడమటి సంతోష్ రెడ్డి, రమేష్, ప్రసాద్, సునీల్, ఓంకార్, నరేష్, అశోక్, నరసింహ చారి, తాటికొండ శ్రీనివాస్ చారి, రత్నాచారి, మహేష్, లక్ష్మయ్య, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య శిబిరం

మేకార్తి దినపత్రిక,

**నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండల్ ఫతేపూర్ గ్రామంలో వారి ఆధ్వర్యంలో**



తెలంగాణ భవన నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నమోదు చేసుకున్న కార్మికుల కోసమై ఉచ్చిత ఆరోగ్య శిబిరాన్ని ఓడ్డేరా సంఘం లో ఏర్పాటు చేస్తూ వారికి ఉచిత డిజిటల్ స్క్రీనింగ్ కార్డ్స్ అందజేస్తూ వారికి ఆరోగ్యం పై అవగాహన కల్పించటం జరిగింది,ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భవన నిర్మాణ నమోదు కార్మికులు పాల్గొన్నరు... ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించిన జూజ వారికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ, ఇలాంటి కార్యక్రమాలను మళ్ళీ మళ్ళీ నిర్చహిశీచాలని కోరుకున్నారు

# ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఆర్ఐ ప్రశాంత్..

మేకార్తి దినపత్రిక జనవరి 26 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని రెవెన్యూ కార్యాలయంలో పని చేస్తున్న ఉత్తమ సేవలు అందించినటువంటి ఆర్ఐ ప్రశాంత్ సోమవారం రోజు ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఆర్ఐ ప్రశాంత్ ను తాసిల్దార్ మారుతి రెడ్డి మరియు కార్యాలయం సిబ్బంది అభినందించారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ శాఖలపై ప్రసంగం
- ప్రభుత్వ పథకాలు, సంక్షేమ వివరాలతో కూడిన శకటాలు, స్టాళ్లు
- ఆకట్టుకున్న విద్యార్థులు నృత్యాలు
- పలువురు లబ్దిదారులకు పరికరాల పంపిణీ

మేకార్తి దినపత్రిక, జనవరి 26 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా క్యాంప్ కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ ల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ భక్తి గీతాలపై విద్యార్థుల నృత్యాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

### స్టాళ్లు.. శకటాలు..

పోలీస్ శాఖ, చేనేత జౌళి శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, అగ్నిమాపక శాఖ, ఎస్డీఆర్ఎఫ్, వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో తమ తమ శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్ళను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కలిసి పరిశీలించారు. వాటి వివరాలను ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

వ్యవసాయ, ఉద్యానవన శాఖ, మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, చేనేత ఌ జౌళి శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక శాఖ, రోడ్డు రవాణా శాఖ శకటాలు పూర్తి వివరాలతో అద్భుతంగా తీర్చిదిద్దగా, విశేషంగా ఆకట్టుకుంది. దివ్యాంగుల కోసం స్కూటీ రెట్రోఫిటెడ్ మోటరైజ్డ్ 17, పలువురు విద్యార్థులకు ల్యాప్ టాప్, 5జీ స్మార్ట్ ఫోన్ పంపిణీ చేశారు.

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్బంఘ రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. ఉత్తమ శకటాలు ప్రదర్శించిన శాఖల అధికారులు, విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన వివిధ శాఖలకు చెందిన 273 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందిచారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా విచ్చేసిన అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఇటీవలే మన జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు అందరి సహకారంతో సజావుగా నిర్వహించుకున్నాము. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు. నేటి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ జిల్లాలో అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మీ ముందు వివరిస్తున్నాను.

### రైతు భరోసా, రుణ మాఫీ

రైతు భరోసా పథకం కింద 149 కోట్ల 27 లక్షల రూపాయలు లక్ష 26 వేల 278 మంది రైతులకు ఇవ్వడం జరిగినది. రైతు రుణ మాఫీ పథకం ద్వారా 46 వేల 492 రైతులకు.. 370 కోట్ల 75 లక్షల రూపాయల లాభం చేకూరింది.

### మహాలక్ష్మి పథకం

మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 59 లక్షల జీరో టికెట్లపై మహిళలు ఉచిత ప్రయాణం చేశారు. ఆహార భద్రతా కార్డు కలిగి ఉన్న కుటుంబాలకు రూ.500/- లకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయబడుచున్నది. జిల్లాలో 93 వేల 104 కుటుంబాలు లబ్ది పొందుచున్నారు.

### ఇందిరా మహిళా శక్తి

ఇందిరా మహిళా శక్తి కింద వేములవాడ, సిరిసిల్ల మున్సిపాలిటీలలో మెప్మా ద్వారా 2 కోట్ల 10 లక్షలతో 102 ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగినది. తొమ్మిది మండల సమాఖ్యల ద్వారా బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం జరిగినది. 2 వేల 837 స్వయం సహాయక బృందాలకు 382 కోట్ల 97 లక్షల తో బ్యాంక్ లింకేజీ రుణాలు ఇప్పించడం జరిగినది. అర్హత గల మైనారిటీ మహిళలకు మొదటి విడతగా 495 కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగినది.

### గృహ జ్యోతి

ఈ పథకం కింద మార్చి 2024 నుంచి డిసెంబర్ 2025 వరకు 21 లక్షల 65 వేల 626 జీరో బిల్లులు జారీ చేసి, 84 కోట్ల 32 లక్షల రూపాయలను చెల్లించడం జరిగింది.

### ఇందిరమ్మ ఇండ్ల పథకం

స్వంత ఇంటి కలను నిజం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నది. 7 వేల 408 ఇండ్లు మంజూరు చేయడం జరిగినది. ఒక్క ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతున్నది. ఇప్పటి వరకు 185 ఇండ్ల నిర్మాణము పూర్తైనది.

### వీటీఏడీఏ ద్వారా రాజరాజేశ్వర దేవస్థానం అభివృద్ధి

దక్షిణ కాశీగా పేరుగాంచిన రాజరాజేశ్వరస్వామి దేవస్థానం పలు అభివృద్ధి పనులతో ముందుకు సాగుతున్నది. ప్రధాన ఆలయ విస్తరణ, అభివృద్ధి, బద్ది పోచమ్మ గుడి అభివృద్ధి, రోడ్ల విస్తరణ, నిత్య అన్నదాన సత్రం నిర్మాణం, గుడి చెరువు అభివృద్ధి, బోటింగ్ తో పాటు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వారి సహకారంతో నాంపల్లి గుట్ట పైన యుద్ధ విమానం ఏర్పాటు మొదలగు అభివృద్ధి పనులు చేస్తున్నాము. ఇప్పటి వరకు 291 కోట్ల రూపాయలు మంజూరు కాగా, ఇంకా వివిధ అభివృద్ధి పనుల కోసం రూ. 980 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగినది.

### ప్రజారోగ్యానికి భరోసా

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది. రెండు నూతన పీహెచ్ సీ భవనాలు ప్రారంభమైనవి. నాలుగు పీహెచ్ సీలు, 17 సబ్ సెంటర్ భవనాలు ప్రగతిలో ఉన్నవి. ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ ఏడాది 51% ప్రసవాలు జరిగినవి. గర్భవతులు, బాలింతలకు రవాణా, పౌష్టిక ఆహారం, అత్యవసర మందులు, రక్త పరీక్షలు, ఆపరేషన్స్, నవజాత శిశువు సంరక్షణ ఉచితముగా కల్పిస్తున్నాము. జిల్లాలోని ప్రజలందరికీ 24/7 అత్యవసర వైద్య సేవల కొరకు 12 వాహనాలు అందుబాటులోకి తేవడం జరిగినది. తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా 90 రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతున్నది.

### నేతన్నలకు చేయూత

సిరిసిల్లలోని నేతన్నలకు నేతన్న పొదుపు, నేతన్న భరోసా, నేతన్న భద్రత పథకాలు అమలు చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడలో రూ.50 కోట్ల కార్పస్ ఫండ్ తో నూలు బ్యాంక్ ఏర్పాటు చేసినది. 6 కోట్ల 22 లక్షల మీటర్ల ఇందిరమ్మ చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల నేత పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం అందించింది. కార్మికులకు నిరంతరం ఉపాధి అందుతుంది.

### పారిశ్రామిక ప్రగతి

జిల్లాలోని అపెరల్ పార్క్ నందు గోకులదాస్ ఇమేజెస్, పంక్చువేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలు 9 కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రారంభించాము. 1 వేయి 900 మందికి ఉపాది కల్పించడం జరిగినది. 309 ఎకరాలలో ఫుడ్ ప్రొసెసింగ్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడమైనది.

### విద్యా వికాసం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణంలో భాగంగా వేములవాడ నియోజక వర్గానికి 200 కోట్ల తో మంజూరు అయినది. బాలిక సాధికారిక లక్ష్యంతో నడుస్తున్న 13 కేజీబీవీ విద్యాలయాల్లో విద్యార్థులకు ఐఐటీ, నీట్ ఫౌండేషన్ కోర్సు, ఎంసెట్ ఇతర పోటీ పరీక్షల్లో శిక్షణ ఇస్తున్నాం. 486 పాఠశాలలో ఐసీటీ ల్యాబ్స్ కల్పించి ఎఫ్ ఎల్ పీల ద్వారా డిజిటల్ మాధ్యమంలో 38 వేల మంది విద్యార్థులకు బోధించడం జరుతున్నది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, హాస్టళ్ళలో డైట్, కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం భారీగా పెంచడం జరిగింది. కామన్ డైట్ ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతున్నది. జిల్లాలోని 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెరుగైన వసతుల కల్పనకై 1 కోటి 81 లక్షల రూపాయలు, అలాగే ప్రయోగశాలల అభివృద్ధికి ఒక్కో కళాశాలకు 50 వేల రూపాయల చొప్పున మంజూరు కాబడినవి.

### తాగునీటి సరఫరా

సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లాలో నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నాము. ఈ మేరకు సంబంధిత శాఖాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

### సన్నాలకు రూ. 500 బోనస్

ఈ ఖరీఫ్ లో 2 లక్షల 70 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరించి 645 కోట్ల రూపాయలను 49 వేల 8 మంది రైతుల ఖాతాలలో జమ చేయబడినది. రూ. 500 చొప్పున 3 కోట్ల 59 లక్షల రూపాయలను 1 వేయి 541 మంది రైతులకు సన్న రకాల బోనసు కింద చెల్లించడమైనది.



### కొత్త రేషన్ కార్డులు:

జిల్లాలో 1 లక్ష 94 వేల 415 రేషన్ కార్డులు ఉండగా, 5 లక్షల 71 వేల 958 మందికి ప్రతి నెల 665 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేయబడుతున్నది. జిల్లాలో జనవరి, 2025 నుంచి 22 వేల 68 కొత్త రేషన్ కార్డులు ఇచ్చాము.

### కాటమయ్య రక్షా సేఫ్టీ కిట్లు:

కాటమయ్య రక్షా సేఫ్టీ కిట్ కింద 1 వేయి 50 మంది గీత కార్మికులకు ఉచితంగా కిట్లు అందించాం.

### ఉచిత చేప పిల్లల పంపిణీ:

జిల్లాలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల పరిధిలోని 348 చెరువుల్లో 1 కోటి 36 లక్షల చేప పిల్లలను 100% సబ్సిడీపై నీటిలో వదలడం జరిగినది. 5 చెరువులలో 100% సబ్సిడీపై 29 లక్షల 80 వేల మేలు రకాలైన రొయ్య పిల్లలను విడుదలకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగినది.

### మహిళా, శిశు, వృద్దులు, దివ్యాంగుల సంక్షేమం

వృద్దుల కొరకు జిల్లాలో ఆశ్రమాలు ఏర్పాటు చేసి 41 మందికి సేవలు అందించడం జరుగుతుంది. వృద్దుల డే కేర్ సెంటరును కూడా ప్రారంభించడం జరిగింది. 25 మంది ట్రాన్స్ జెండర్స్ కి గుర్తింపు కార్డ్స్ అందించాము. సఖి కేంద్రం ద్వారా 1 వేయి 364 కేసులు పరిష్కరించడం జరిగినది. దివ్యాంగ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ అందించడం జరిగింది. ఆర్థిక స్వావలంబన పథకం క్రింద దివ్యాంగులకు పెట్రోల్ పంపు ఏర్పాటు చేయడం జరిగినది. 104 మంది దివ్యాంగులకు 96 లక్షల 89 వేల రూపాయలు సబ్సిడీ అందించి స్వయం ఉపాధిని ప్రోత్సహించడం జరుగుతున్నది. అనాథ పిల్లల కోసం నెలకు 4 వేల రూపాయల చొప్పున 112 మందికి మిషన్ వాత్సల్య పథకం క్రింద స్పాన్సర్ షిప్ అందించడం జరిగినది. “ఆరోగ్య లక్ష్మి” లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో 18 వేల 838 మంది 6 నెలల నుంచి 3 ఏండ్ల పిల్లల ఒక్కొక్కరికీ నెలకు 2.5 కి.గ్రా. బాలామృతం ప్యాకెట్, 16 గ్రుడ్లు టేక్ హోం రేషన్ గా అందించడం జరుగుతున్నది. జిల్లాలో 8 నూతన అంగన్వాడీ భవనాలు నిర్మించడం జరిగినది. వేములవాడ లో నూతన ఐసీడీఎస్ భవనాన్ని ప్రారంభించడం జరిగింది.

### చేయూత పెన్షన్లు:

జిల్లాలో 1 లక్ష 16 వేల 612 మంది వృద్దులు, వితంతువులు, చేనేత, గీత కార్మికులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, టెకేదార్లకు మరియు ఎయిడ్స్, ఫైలేరియా, డయాలసిస్ పేషంట్లకు ప్రతి నెలా 25 కోట్ల 60 లక్షల రూపాయలు చేయూత పెన్షన్ కింద పంపిణీ చేయడం జరుగుతుంది.

### భూ భారతి

భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 2025లో నూతన భూభారతి చట్టం అమలులోకి తెచ్చి పోర్టల్ ప్రారంభించింది. ఈ చట్టంలో భాగంగా భూమి కొలతల సమస్యల పరిష్కారానికి జిల్లాలో 66 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించడం జరిగినది.

### గ్రామ పంచాయతీల వికాసం:

గ్రామ పంచాయతీలలో పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ 1 వేయి 203 మంది మల్టీ పర్పస్ వర్కర్లను నియమించి, ప్రతి నెలా రూ.9500/- చొప్పున చెల్లించడం జరుగుతున్నది. జిల్లాలో 9 నూతన జీపీ భవనాలు నిర్మించడం జరిగినది.

### మునిసిపాలిటీల వికాసం:

సిరిసిల్ల, వేములవాడలో జంక్షన్ల సుందరీకరణ, వివిధ వార్డులలో ఆధునిక మరుగుదొడ్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతున్నది. అమృత్ 2.0 పథకం క్రింద మంచి నీటి సరఫరా అభివృద్ధి పనులు కూడా చేయడం జరగుతున్నది.

### ప్రజా సమస్యల పరిష్కారం:

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణిలో ఈ సంవత్సరం వివిధ శాఖలకు సంబంధించిన 3074 దరఖాస్తులను పరిష్కరించడం జరిగినది. ప్రజల సమస్యల పరిష్కారమే ముఖ్యమైన ఏకైక లక్ష్యంతో నేను మరియు నా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాము. జిల్లాలోని వివిధ శాఖల ద్వారా నిరంతరంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నాం. ఇందుకు కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అభినందనలు. గణతంత్ర వేడుకల సందర్భంగా మీ అందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ ముగిస్తున్నాను.కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, డీ ఎస్ పీ నాగేంద్రచారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే వేడుకల్లో విషాదం

- జెండా ఆవిష్కరణ సమయంలో గుండెపోటుతో ఎస్ఐ కన్నుమూత

మేకార్తి దినపత్రిక, జనవరి ప్రతినిధి

రిపబ్లిక్ డే వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్న వేళ, మహారాష్ట్రలోని ధరాశివ్ జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. విధి నిర్వహణలో ఉన్న ఎస్ఐ గుండెపోటుతో అకస్మాత్తుగా కుప్పకూలి మృతి చెందారు. ధరాశివ్ జిల్లా ఉమర్గా టౌన్?లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాక ఆవిష్కరణ జరుగుతుండగా, ఎస్ఐ మోహన్ జాదవ్ జాతీయ పతాకానికి వందనం చేస్తూ అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యారు. ఒక్కసారిగా వెనక్కి పడిపోవడంతో ఆయన తలకు తీవ్ర గాయమైంది.వెంటనే సహచరులు ఆయనను ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే ఆసుపత్రికి తీసుకెళ్లేలోపే ఎస్ఐ మోహన్ జాదవ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటన అక్కడ ఉన్న అధికారులు, స్థానిక ప్రజలను తీవ్రంగా కలచివేసింది.రాష్ట్ర ఎక్సైజ్ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, ప్రాథమికంగా గుండెపోటే మృతికి కారణమని భావిస్తున్నప్పటికీ, పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని పేర్కొన్నారు. అవసరమైతే



పోస్టుమార్టం నివేదిక ఆధారంగా మరింత స్పష్టత రానుంది.దేశ గౌరవాన్ని సూచించే జాతీయ పతాకానికి వందనం చేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎస్ఐ మోహన్ జాదవ్ మృతిపై పలువురు అధికారులు సంతాపం తెలిపారు. ఈ విషాద ఘటన రిపబ్లిక్ డే వేడుకలను ఒక్కసారిగా విషాదంలో ముంచింది.

# రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆద్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

మేకార్తి దినపత్రిక, జనవరి 26 వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమేశ్వర సదన్ వసతి గృహంలోను, అలాగే శ్రీ రాజరాజేశ్వర సంస్కృత పాఠశాలలోను ఆలయ కార్యనిర్వహణాధికారి రమాదేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ సిబ్బంది ఈవో రమాదేవి కి గార్డ్ ఆఫ్ ఆనర్ అందజేశారు. అనంతరం ఆలయ ఉద్యోగులు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగాలు చేసి, దేశ స్వాతంత్ర్యం, రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించారు.అలాగే శ్రీ రాజరాజేశ్వర సంస్కృత పాఠశాలలో విద్యార్థులకు గేమ్స్ నిర్వహించగా, విద్యార్థులు ప్రసంగాలు చేసి, సాంస్కృతిక కార్యక్రమాలుగా నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ఆలయ ఈవో రమాదేవి చేతుల మీదుగా మెమెంటోలు బహూకరించారు.ఈ వేడుకల్లో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు, సంస్కృత పాఠశాల విద్యార్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని





విజయవంతం చేశారు.కార్యక్రమానికి హాజరైన వారందరికీ స్వామివారి లడ్డు ప్రసాదం, పులిహోరను ఏర్పాటు చేసి పంపిణీ చేశారు.

# డ్రైవర్ సీట్ లోనే కుప్పకూలిన మరో డ్రైవరన్నా!

మేకార్తి దినపత్రిక, జనవరి 26
హైదరాబాద్ ప్రతినిధి



హైదరాబాద్. డ్రైవర్లు రిటైర్డ్ అవుతుండడం కొత్తవారి రిక్రూట్మెంట్ లేకపోవడంతో ఉన్నవారిపైన రోజు రోజుకు పని భారం పెరుగుతుంది ఓవైపు మానసిక ఒత్తిడి మరోవైపు శరీరక శ్రమతో డ్రైవర్లు స్టీరింగ్ పైనే ప్రాణా లు వదులుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత ఆరు నెలల కాలంలో డ్యూటీలో ఉండగానే గుండెపోటుతో ఐదుగురు ఆర్టీసీ డ్రైవర్లు చనిపోవడం మరికొందరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యంలోనే డ్రైవింగ్ సీట్లోనే ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్ కుప్పకూలిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. హైదరాబాదు నుంచి విజయవాడకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ గుండె పోటుతో ప్రాణాలు విడిచారు. చౌటుప్పల్ వద్ద డ్రైవర్ కు చాతిలో నొప్పి రావడంతో బస్సును రోడ్డు పక్కకు ఆపేశాడు. అది గమనించిన ప్రయాణికులు వెంటనే అతనిని ఆటోలో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు అక్కడ వైద్యులు లేరని చెప్పడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుడు విజయవాడ డిపోలో పనిచేస్తున్న గొల్లపూడి కి చెందిన నాగరాజు (38) గా గుర్తించారు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మియాపూర్ నుంచి అమరావతి బస్సు విజయవాడకు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన తాసిల్దార్ మారుతి రెడ్డి.**

మేకార్తి దినపత్రిక జనవరి 26 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మారుతి రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు మహనీయులను స్మరించారు అనంతరం మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తో పాటు ఎంపీడీవో రాజేందర్ మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సగౌడ్, ఏపీవో అరుణ, పోలీస్ సిబ్బంది, వార్డ్ సభ్యులు వివిధ పార్టీల మండల అధ్యక్షులు, రాజకీయ నాయకులు ప్రజలు మండల సిబ్బంది పాల్గొన్నారు

# 77 వ గణతంత్ర దినోత్సవం.వేడుకలు.భూంపల్లి.

జాతీయ జెండా ఆవిష్కరించిన.యస్.సి యస్ టి. చైర్మన్ బక్కి వెంకటయ్య.



77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం రోజున అక్బర్పేట్ భూంపల్లి మండలం భూంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య సర్పంచ్ రంగయ్య గారి జన్నారెడ్డి ఉపసర్పంచ్ బాలిశెట్టి అనూష నందం గౌడ్ . వార్డు సభ్యులు విద్యార్థులు విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని గణతంత్ర వేడుకలను జరుపుకున్నారు.

# ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఆకుల రవి గౌడ్.

మేకార్తి దినపత్రిక జనవరి 26 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



సిద్దిపేట జిల్లా తొగుట మండలం యం పి డి ఓ కార్యాలయంలో పని చేస్తున్న ఆకుల రవి విధులను సమర్థవంతంగా నిర్వ హిస్తున్నందుకు ప్రభుత్వం సేవలను గుర్తించి ప్రతిభ ప్రశంస పత్రాన్ని అందించడం జరిగింది సోమవారం రోజు నా కలెక్టర్ శ్రీమతి కె హైమవతి ఐఏఎస్ గారు చేతుల మీదుగా అందించారు మరియు ప్రభుత్వం మీ సేవలను జిల్లా స్థాయిలో గుర్తించి ప్రశంస పత్రంతో సత్కరిస్తున్నారు. కార్యాలయా సిబ్బంది అభినందించారు.

# అచ్చంపేట మార్కెట్లో వేరుశనగకు రికార్డు ధర రూ.11877 వేలు

**- రాష్ట్ర చరిత్రలో పెద్ద మొత్తంలో వేరుశనగకు ధరలు**

మేకార్తి దినపత్రిక






తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంతోనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోందని, రైతులు సంతోషంగా జీవిస్తున్నారని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అచ్చంపేట వ్యవసాయ మార్కెట్లో వేరుశనగ పంటకు రికార్డు స్థాయిలో క్వింటాల్ కు రూ.11,877 ధర పలికిందని తెలిపారు. అచ్చంపేట వ్యవ సాయ మార్కెట్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా రైతులకు గిట్టుబాటు ధరలు లభిస్తుండటంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని అన్నారు. రైతులు మార్కెట్ కు తీసుకొచ్చే పంటల్లో రాళ్లు, రప్పలు, కట్టెపుల్లలు, చెత్త లేకుండా శుభ్రంగా తీసుకొస్తే మరింత మెరుగైన ధరలు లభిస్తాయని సూచించారు. ధరలు స్థిరంగా ఉన్నప్పుడే రైతుల కళ్లలో సంతోషం కనిపిస్తుందని పేర్కొన్నారు. ఈ రోజు మార్కెట్ కు మొత్తం 458.50 క్వింటాళ్ల వేరుశనగపంట రాగా, అత్యధిక ధర రూ. 11,877, మోడల్ ధర క్వింటాల్ కు రూ.11,407, తక్కువ ధర క్వింటాలుకు రూ.9,669 గా నమోదైంది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ నరసింహులు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రాత్లావత్ కృష్ణ, సూపర్వైజర్లు జహంగీర్, కమరుద్దీన్, రైతులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సభ్యులు
## వ్యాపారవేత్తలుగా ఎదగాలి.... జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం... శాసనసభ్యులు సంజీవరెడ్డి**
**- నారాయణఖేడ్ రైతు వేదికలో మహిళా సంఘాల ఉత్పత్తులు, విక్రయాల మేళా ప్రారంభం**

మేకార్తి దినపత్రిక

మహిళా సంఘాల సభ్యులు వ్యాపార వేత్తలుగా ఎదిగి సమాజంలో ఉన్నతంగా రాణించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు, స్వయం ఉపాధికి బాట వేస్తూ మహిళా సంఘాల జాతర పేరిట నారాయణఖేడ్ డివిజన్ స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శన మరియు విక్రయ మేళాను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి తో కలిసి ఆదివారం నారాయణఖేడ్ రైతు వేదికలో ప్రారంభించారు. ఈ మేళా ఈరోజు, రేపు రెండురోజులపాటునిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను పరిశీలించారు. ఆయా ఉత్పత్తుల తయారీ విధానం, మార్కెటింగ్ వివరాలను మహిళలతో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మహిళా సంఘాల ఆర్థిక ప్రగతిని ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన నాణ్యమైన ఉత్పత్తులను ఒకే వేదికపై ప్రదర్శించి విక్రయించేలా ఈ మేళాను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణాలు పొంది మహిళలు ఏ విధంగా స్వంత వ్యాపారాలు ప్రారంభించి స్థిర ఆదాయం సాధిస్తున్నారో ప్రజలకు తెలియజేయడమే ఈ మేళా ఉద్దేశమన్నారు. నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల మహిళా సంఘాల ఉత్పత్తులు ఇక్కడ



ప్రదర్శించారని, ఇతర మహిళలకు స్ఫూర్తి దాయకంగా ఉండేలా సెర్ప్, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తులను చూసి పెద్ద మొత్తంలో ఆర్డర్లు ఇచ్చి కొనుగోలు చేయడం ద్వారా మహిళలకు చేయూత నివ్వాలని ఆమె ప్రజలను కోరారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు సంజీవరెడ్డి మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం అందించి వారిని వివిధ వ్యాపారాల్లో రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. మహిళలు ఆర్గానిక్ పండ్లు, కూరగాయలు సాగు చేయడం, బోటిక్ నిర్వహణ, ఆహార ఉత్పత్తుల తయారీలో మంచి నైపుణ్యం ప్రదర్శిస్తున్నారని ప్రశంసించారు. అయితే మార్కెటింగ్, ప్యాకింగ్, లేబెలింగ్?పై మరింత దృష్టి సారించి బల్క్ మార్కెటింగ్ చేపడితే వారి ఆదాయం మరింత పెరుగుతుందని, అందుకు అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. రుణాలు పొందిన మహిళా సంఘాల సభ్యులు ఇతర అవసరాలకు వినియోగించకుండా స్వంత వ్యాపారాలు ప్రారంభించి స్థిర ఆదాయం పొందే దిశగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డీఆర్?డీఓ అడిషనల్ పీడీ సూర్యారావు, తహసిల్దార్,ఏ పి ఎం లు, డిపిఎంలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి చెక్ పడుతుందనే 'వీబీజీ-రాంజీ' చట్టంపై కాంగ్రెస్ అక్కసు

**- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవపురం లక్ష్మీనరసయ్య**

మేకార్తి దినపత్రిక



నూతన వీబీజీ-రాంజీ చట్టంతో కాంగ్రెస్ పాలకుల కమిషన్ల దందాకు కేంద్రం చెక్ పెట్టిందని, అందుకే ఆ పార్టీ నేతలు ఈ చట్టంపై విషప్రచారం చేస్తున్నారని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవపురం లక్ష్మీనరసయ్య విమర్శించారు. సిరిసిల్లలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో నూతన చట్టంపై నిర్వహించిన కార్యశాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిజిటల్ హాజరు, జియో ట్యాగింగ్ విధానాలతో కూలీల సొమ్ము నేరుగా వారి ఖాతాల్లోకే జమ అవుతుండటంతో మధ్యలో నొక్కేయడానికి అవకాశం లేకుండా పోయిందని అన్నారు. అందుకే కాంగ్రెస్ ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ దివాలాకోరు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. పనిదినాలను 125 రోజులకు పెంచడం, పని కల్పించలేకపోతే నష్టపరిహారం చెల్లించాలనే నిబంధన కూలీలకు వరప్రదానమని పేర్కొన్నారు. గ్రామాల రూపురేఖలు మార్చేందుకు మోదీ ప్రభుత్వం 80 శాతం అదనపు బడ్జెట్తో ముందుకు వెళ్తోందని చెప్పారు. గ్రామాల్లో గిడ్డంగులు, రోడ్లు, ఆసుపత్రుల నిర్మాణాలతో గ్రామాలు వికసిస్తుంటే అది కాంగ్రెస్కు ఇష్టం లేదా? అని ప్రశ్నించారు. రఫేల్ నుంచి రామమందిరం వరకు దేశానికి ఏ మంచి జరిగినా అడ్డుకోవడమే అజెండాగా పెట్టుకున్న కాంగ్రెస్, ప్రజల దృష్టిలో నేడు 'యాంటీ నేషనల్ కాంగ్రెస్'గా ముద్ర పడిందని విమర్శించారు. వ్యవసాయ పనిదినాల్లో 60 రోజుల విరామంతో కూలీలకు అదనపు ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా రైతులకు కూలీల లభ్యత కూడా పెరుగుతుందని వివరించారు. పని ప్రదేశాల్లోనే వీబీజీ-రాంజీ చట్టం గొప్పతనాన్ని కూలీలకు వివరించి, కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు. మండల, జిల్లా కేంద్రాల్లో వివిధ వర్గాల ప్రజలతో సభలు, సమావేశాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి శంకర్, మట్ట వెంకటేశ్వర రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి అన్నాడి జలపతి రెడ్డి, మండల అధ్యక్షులు, కిసాన్ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ హాకీకి హుజురాబాద్ 'స్టిక్' వారసులు

**- రాంచీలో జరిగే టోర్నీకి నలుగురు విద్యార్థుల ఎంపిక**

మేకార్తి దినపత్రిక

హుజురాబాద్ గడ్డపై హాకీకి ఉన్న సంప్రదాయాన్ని మరోసారి చాటుతూ నలుగురు యువ క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్కు చెందిన ఈ విద్యార్థులు ప్రతిష్టాత్మక జాతీయ హాకీ టోర్నీలో పాల్గొననున్నట్లు వెల్లడైంది. వనపర్తి జిల్లాలో జనవరి 9, 10, 11 తేదీల్లో నిర్వహించిన 69వ రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన నిమ్మటూరి లవణీ ప్రియ, ఈ. రిషిక, సాదుల అభినయ్, కె. చరణ్?లు జాతీయ జట్టులో చోటు దక్కించుకున్నారు. లవణీ ప్రియ ఏకశిలా పాఠశాల (సీబీఎస్ఈ)లో పదవ తరగతి చదువుతుండగా, రిషిక ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి, అభినయ్ వివేకవర్ధిని పాఠశాలలో ఎనిమిదవ తరగతి, చరణ్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ సైనిక్ పాఠశాల, కరీంనగర్?లో తొమ్మిదవ తరగతి చదువుతున్నారు. ఈ నెల 27 నుంచి జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో జరగనున్న జాతీయ స్థాయి హాకీ టోర్నీలో రాష్ట్ర జట్టు తరపున వీరు పోటీపడనున్నారు. ఇప్పటికే పోటీలకు సిద్ధమవుతున్న క్రీడాకారులు జాతీయ స్థాయిలో తమ నైపుణ్యాన్ని చాటేందుకు కృషి చేస్తున్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను హుజురాబాద్ హాకీ క్లబ్ ప్రతినిధులు, సీనియర్ క్రీడాకారులు ఘనంగా అభినందించారు. హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్, సెక్రటరీ తిరుపతి, జిల్లా హాకీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ సెక్రటరీ గంగిశెట్టి ఉమామహేశ్వర్?తో పాటు పీఈటీ వేముల రవి కుమార్, ఎండి. సజ్జు, భూసారపు శంకర్, సాదుల శ్యామ్ కుమార్, టి. శ్రీనివాస్, మాటూరి రాజేష్, సాయి కృష్ణ, కాయంకంటి రాజేష్, గుడ్డేలుగుల ప్రదీప్, సబ్బని విక్రం, మోటపోతుల విక్రమ్, వినయ్, వంశీ, విపుల్ బన్నీ, రాజ్ కుమార్, మిథున్, మధు తదితరులు శు భాకాంక్షలు తెలిపారు. అలాగే ఏగశిర ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ దినేష్ రెడ్డి, దేఖవర్ధిని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ కూడా అభినందనలు తెలిపారు.



# బావాబామ్మర్దులు ఇసుక అమ్ముకుని వేలకోట్లు దోచుకున్రు

- హరీష్ రావ్, కేటీఆర్లపై మైనంపల్లి హన్మంతరావ్ ధ్వజం



మేకార్తి దినపత్రిక
బావాబామ్మర్దులు అక్రమంగా ఇసుక అమ్ముకుని వేలకోట్లు దోచుకున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావ్ ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మెదక్ పట్టణానికి చెందిన మెదక్ సొసైటీ మాజీ చైర్మెన్, మాజీ కౌన్సిలర్చింతల నర్సింలు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల కిష్టయ్య, మాజీ కౌన్సిలర్ మాడిశెట్టి అంజయ్య తమ అనుచరులతో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాయ గార్డెన్ నుంచి వెంకటేశ్వర గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో మైనంపల్లి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాములో అప్పుడు మంత్రిగా ఉన్న హరీష్ రావ్ హవేలి ఘనపూర్ మండలం సర్ధన వద్ద మంజీరా నది నుంచి, కొల్చారం మండలం కొంగోడ్ వద్ద హల్దీ వాగు నుంచి అక్రమంగా పెద్ద ఎత్తున ఇసుక తరలించి అమ్ముకున్నారని ఆరోపించారు. ఇసుక దొంగతనం ఎవరు చేశారో మెదక్ ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు. ఆయనకు వేల కోట్లు ఎక్కడ నుంచి వచ్చాయన్నారు. హరీష్ రావ్ మెదక్ జిల్లాలో ఇసుక అమ్ముకుంటే, ఆయన బావ మరిది కేటీఆర్ సిరిసిల్ల జిల్లాలో నుంచి పెద్ద మొత్తంలో ఇసుక తరలించి అమ్ముకున్నారని ధ్వజమెత్తారు. అక్కడి దళితులు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటే వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగింపజేశారని, దాంతో సంసారానికి పనికి రాకుండా అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్ మెదక్ వచ్చి ఎంతో అభివృద్ధి చేశామని చెప్పడాన్ని హన్మంతరావ్ తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాములో మెదక్ నుంచి అనేక ప్రభుత్వ కార్యాలయాలను సిద్ధిపేట తరలించారని, వాటన్నింటిని మళ్లీ మెదక్ తీసుకొస్తేనే ఆయనకు గౌరవిస్తామని, లేకుంటే ఇక్కడ తిరగకుండా అడ్డుకునే పరిస్థితి ఉంటుందన్నారు. హరీష్ రావ్ వెంట ఉన్న వారు కుంబకోణాలకు పాల్పడ్డారని హన్మంతరావ్ ధ్వజమెత్తారు. ఒకాయన సొసైటీని దోచుకున్నారని పరోక్షంగా మాజీ ఎమ్మెల్యే పద్మా రెడ్డి భర్త దేవేందర్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అధికారాన్ని ఉపయోగించి అతనిపై యాక్షన్ లేకుండా అందరిని మ్యానేజ్ చేశారన్నారు. అన్ని కుంబకోణాలు బయట పెడతామని, క్యారెక్టర్ లేని వారి భాగోతాలు బయటకు తీస్తామన్నారు. కొన్ని నెలల కిందట భారీ వరదలు వచ్చి విపరీతమైన నష్టం జరిగినప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ వచ్చి పంట నష్టం పై రివ్యూ చేశారని గుర్తు చేశారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా వరదలు వచ్చినప్పుడు ఇలా స్పందించలేదన్నారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్, తాను కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు సహాయకార్యక్రమాల్లో పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు. మెదక్ అభివృద్ధి విషయంలో ఎట్టి పరిస్థితిలో వెనుకకు పోమని, రోహిత్ రావ్ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మెదక్ నియోజకవర్గానికి దాదాపు రూ.200 కోట్లు తెచ్చి అభివృద్ధి చేస్తున్నారన్నారు. మెదక్ చర్చి వద్ద అభివృద్ధి పనులకు రూ.29.34 కోట్లు, ఏడుపాయల అభివృద్ధి పనులకు రూ.35 కోట్లు, మెదక్ పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.80 కోట్లు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. మెదక్, రామాయంపేట మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో సీనియర్లకు పోటీ చేసే అవకాశం దొరక్క పోతే వారికి నామినేటెడ్ పదవులు ఇస్తామని భరోసా ఇచ్చారు.

## బీర్పూర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జాతరకు మంత్రి లక్ష్మణ్ కుమార్ ను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు

మేకార్తి దినపత్రిక



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో నిర్వహించే శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈమేరకు ధర్మపురి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు . జనవరి 28వ తేదీ నుండి ఫిబ్రవరి 8వ తేదీ వరకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు తెలిపారు. జనవరి 30వ తేదీన స్వామివారి కల్యాణం ఫిబ్రవరి 6వ తేది రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ధర్మపురి ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింగం ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్య కుటుంబాలకు అల్లం బాలకిషోర్ రెడ్డి అండ

మేకార్తి దినపత్రిక



గీసుగొండ మండలం శాయంపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలను అల్లం బాలకిషోర్ రెడ్డి పరామర్శించి మానవీయ స్పందన చూపించారు. కొంపల్లి రోజారాణి, కొంగర కొమ్మలు, నమిండ్ల కుమారస్వామి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే స్పందించారు. అల్లం బాలకిషోర్ రెడ్డి తరపున జిల్లా నాయకులు వీరగోని రాజకుమార్, అల్లం మర్రెడ్డి బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులోనూ అల్లం బాలకిషోర్ రెడ్డి టీమ్ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే, తీవ్ర అనారోగ్యంతో నడవలేని పరిస్థితిలో ఉన్న నమిండ్ల కుమారస్వామికి అవసరమైన వీల్?చైర్?ను వెంటనే అందజేయించారు. కష్ట సమయంలో రాజకీయాలకు అతీతంగా చూపిన ఈ మానవీయ సేవలు గ్రామ ప్రజల్లో విశేష ప్రశంసలు పొందాయి.

## క్యాడర్ క్యాంప్ ముగింపు

మేకార్తి దినపత్రిక



సమతా సైనిక్ దళ్ కు100 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న తరుణంలో వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ ప్రాంగణంలో నిర్వహించిన సంస్థ సమతా సైనిక్ దళ్ క్యాడర్ క్యాంప్ సోమవారంతో ముగించనుంది. అంబేద్కర్ యువ జనసంఘం వాంకిడి ఆధ్వర్యంలో నెల 16 నుండి 26 వరకు 10 రోజుల సమతా సైనిక్ దళ్ క్యాడర్ క్యాంప్ ను సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర శిక్షణ అధికారి మార్షల్ జెల్లా గోవర్ధన్ గారిచే నిర్వహించడం జరిగింది. గణతంత్రం రోజు ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్లు తెలిపారు. గణతంత్ర దినోత్సవము జనవరి 26 రోజున జేత్వన్ బుద్ధ విహార్ వాంకిడి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవరణలో జాతీయ పతాక ఆవిష్కరణ మరియు గౌరవ వందనం సమర్పణ ఉదయం 8.00గంటలకు నిర్వహించడం జరుగును. సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో మార్చ్ ఫాస్ట్.... 77వ మార్స్ పాస్ట్... మరియు రేపు జరగబోయే గుణ తంత్ర దినోత్సవ వేడుకలలో సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో వివిధ కార్యాలయాలు మార్చ్ ఫాస్ట్ నిర్వహిస్తున్నామని, సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ కుమార్, మరియు బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు అశోక్ ముహూర్కర్, బిఎస్ఐ మండల అధ్యక్షులు దుర్గాజి దుర్గే, బిఎస్ఐ మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రే విజయ్ కుమార్, బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు రోషన్ ఉగ్రే, డోంగ్రే రమేష్,శ్యామ్ రావు దుర్గే, సునీల్ కుమార్ దుర్గే, శ్యామ్ రావు, దండోజి దుర్గే, బలవంతరావు ఉగ్రే. తదితరులు పాల్గొన్నారు.

## 77 వ గణతంత్ర దినోత్సవ ప్రసంగం. బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్ .

మెకార్తి దినపత్రిక జనవరి 26 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.




బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్ 77వ గణతంత్ర దినోత్సవ ప్రసంగం ప్రియమైన భారతీయులారా! వందేమాతరం! మన దేశ రాజ్యాంగాన్ని అమలు చేసుకుని 77 సంవత్సరాలు పూర్తి చేసిన ఈ పవిత్ర గణతంత్ర దినోత్సవంలో, బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడిగా మీ అందరికీ శు భాకాంక్షలు అందిస్తున్నాను. డా. అంబేద్కర్ గారి స్వప్నం రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని హామీ ఇచ్చినప్పటికీ, ఇవి ఇంకా అట్టడుగు భారతీయులకు చేరలేదు. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి, పేదరికం, నిరుద్యోగం పెరుగుతున్నాయి యువ శక్తి నిర్వీర్యమవుతోంది. ఇది మన దేశానికి తగనిది!

బ్లూ ఇండియా పార్టీ ఈ సమస్యలకు స్థిరమైన పరిష్కారంగా ముందుకు సాగుతోంది. జనాభా దామాషా పద్ధతి ప్రకారం అధికారాల్లో, అన్ని రంగాల్లో ప్రాతినిధ్యాన్ని కల్పించుట .వార్డు మెంబర్ నుంచి పార్లమెంటు మెంబర్ వరకు .అధికార అవకాశాలు దక్కని కులాలకు, రొటేషన్ పద్ధతిలో ప్రాతినిధ్యం కల్పించడం. చట్టసభలు, పార్లమెంట్?లో జీవన ప్రమాణాలు పెంచే ప్రణాళికలు తయారు చేసే దగ్గర ఆ కులాల ప్రతినిధులు ఉండేటట్లు చేయడమే అధికారంలో వాటా అందించినట్లు. ప్రైవేటు రంగంలో కూడా జనాభా దామాషా పద్ధతి ప్రకారం ప్రాతినిధ్యాన్ని కల్పించుట. మహిళలు, దివ్యాంగులకు కూడా జనాభా దామాషా ప్రాతినిధ్యం. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు, కర్ణాటక మున్సిపల్ ఎన్నికల్లో పోటీ పడుతున్నాం. వివిధ రాష్ట్రాల్లో కార్యక్రమాలు విస్తరిస్తూ, బీసీ-ఎస్సీ-ఎస్టీ-మైనారిటీల చేతిలో స్థాపితమైన పార్టీగా ముందుకెళ్తున్నాం జీరో బడ్జెట్ పాలసీ అవినీతి రహిత, పారదర్శక పరిపాలన. విద్య, వైద్యం, న్యాయం ప్రజలకు ఉచితం. ఇకనైనా మనం మారాలి! మిగతా రాజకీయ పార్టీలను వదిలి, బ్లూ ఇండియా పార్టీలో సభ్యులుగా చేరండి. సమాన అవకాశాలు, హక్కులు, వాటాలు పొందండి. సహజ సంపదపై హక్కులు పొందండి!ఈ దేశాన్ని చక్కటి మార్గంలో నడిపే రోజు ఇక ముందే. మీరంతా మా బలం ముందుకు రండి,అసమానతలు లేని నీలి భారత నిర్మాణంలో పాల్గొనండి! జై భారత్! జై బ్లూ ఇండియా!. ధన్యవాదాలు.

## చింతల గట్టు వట్టి వాగు సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న మడే బిక్షపతి



మేకార్తి దినపత్రిక
మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరలో భాగంగా ఆదివారం నాడు ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చింతల గట్టు వట్టి వాగు జాతరను సందర్శించి సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శనం చేసుకున్నారు ఆదివాసి ఆరాధ్య దైవాలు సమ్మక్క సారలమ్మ లు నాడు కాకతీయుల రాజ్యకాంక్షకు వ్యతిరేకంగా ఆదివాసీల ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ వీరోచితమైన పోరాటం చేసి గాయపడి వనములో ప్రవేశించి కుంకుమ భరణి రూపంలో ఆదివాసీలకు ఆరాధ్య దైవాలుగా మారి వందల సంవత్సరాలైనా ఇప్పటికీ ఆదివాసీలకే కాకుండా యావత్ తెలంగాణ మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ వంటి భారతదేశంలోని పలు ప్రాంతాల నుంచి ఎంతోమంది ప్రజలకు నేటికీ వారి మహత్యాన్ని తెలియజేస్తూ ఆరోగ్యంగా ఉన్నారని ప్రజలంతా వారి మహత్యాలను పొందుతూ నేటికీ ఘనంగా జాతరను జరుపుకోవడం చాలా గొప్ప విషయమని భావితరాలకు వారి వీర గాధను మనం తెలియజేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు వీరితోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్టు రిటైర్డ్ అడ్మినిస్ట్రేషన్స్ ఆఫీసర్ పిన్న కుమారస్వామి తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి అడిగే నాగేశ్వరరావు దొర జాతర చైర్మన్ లక్ష్మయ్య తో పాల్గొన్నారు.

## జనవరి 26 రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు

మేకార్తి దినపత్రిక



జనవరి 26 రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు దేశమంతట త్రివర్ణ పతాకం రెప రెప లాడుతుంది రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరుగుతాయి అయితే ఇది మొక్కుబడి కార్యక్రమం కాకూడదు అని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఒక పత్రిక ప్రకటనలు తెలిపారు రాజ్యాంగాన్ని తయారు చేయటానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది రాజ్యాంగం అనేది ప్రతి దేశంలో అత్యున్నత చట్టం దీని ద్వారానే అన్ని వ్యవస్థలు ఏర్పడతాయి అధికారాలు సక్రమి స్తాయి ప్రజలకు సైతం ప్రాథమిక హక్కులు స్వే చ్ఛలు లభిస్తాయి లౌకిక ప్రజా స్వామిక రిపబ్లిక్ గా నిర్మించాలని చెప్పింది, అందరికీ విద్య ఆరోగ్యంతో పాటు మత్తు పదార్థాలు మధ్యాన్ని షేధం వంటి అంశాలు రాజ్యాంగంలో పెద్దలు చేర్చారు, సహజ వనరులు సంపద ప్రజలందరికీ చెందేలా చర్యలు తీసుకోవాలని సూచించింది, రాజ్యాంగం బద్దంగా చట్టబద్ధ గానే అరంచి వేస్తున్న సందర్భాలు నేడు నిత్యం జరుగుతున్నాయి ఆర్టికల్ 21 వ్యక్తి సెక్షను ప్రాణాన్ని చట్టరీత్యా తప్పు ఇతర పద్ధతుల్లో జైలు శిక్ష అనుభ వించేవాళ్లు ఉన్నారు, నేడు ఆపరేషన్ కగార్ పేరుతో గిరిజనులను మావోయిస్టులను కాల్చి చంపుతున్నారు రాజ్యాంగం కల్పించిన ప్రాణ రక్షణ హక్కు ఆర్టికల్ 21 ఎక్కడ అమ్ములు కావట్లేదు మరోవైపు నేర స్తులతా స్వేచ్ఛగా తప్పించుకొని తిరుగుతున్నారు సందర్భాలు ఉదాహరణలు అనేకం ఉన్నాయి, బాలికపై లైంగిక దాడి కేసులో బిజెపి మాజీ ఎమ్మెల్యే కుల్దీప్ సెం గార్ కు శిక్ష పడిన సరేనా సాక్షాధారాలు లేవని విడుదల చేశారు ఇదేమి అన్యాయం అంటే చట్టం ముందు అందరూ సమానం ,కాదన్న మాట అలాగే ఆర్టికల్ 355 ప్రకారం రాష్ట్రాలలో శాంతి భద్రతలు కాపాడటానికి కేంద్రం పారా మిలిటరీ సైనిక బలగాలను మొ హరింప చేయటానికి అవకాశం ఇస్తుంది ఇవాళ ప్రత్యేకించి కాశ్మీర్ మణిపూర్ ఇతర ఈశాన్య భారతం లోనే సైనిక బలగాల ప్రత్యేకంగా అధికారాలు చట్టం ద్వారా అక్కడ ప్రజలు హక్కులను కాపాడాలి రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులని ఇప్పుడున్న పాలకులు కాలరాస్తు న్నారని తెలిపారు

## ఒడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

- జమ్మికుంట 16వ వార్డులో కాంగ్రెస్కు భారీ బలం

మేకార్తి దినపత్రిక



హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణ పరిధిలోని 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి భారీ బలం చేకూరింది. డాక్టర్ సురంజన్ ఆధ్వర్యంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. డాక్టర్ సురంజన్ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ విశేష సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పార్టీలో చేరిన నాయకులు ప్రశంసలు కురిపించారు. ఆయనను 16వ వార్డు కౌన్సిలర్గా గెలిపించి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాసాల రామస్వామి అజయ్తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేశాయి.

## 2వ వార్డు బీఅర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉమా శంకర్..

- ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా
- మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆశీస్సులతో మీ ముందుకు వస్తున్న

మేకార్తి దినపత్రిక



ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఆయా పార్టీల నుండి అశావాహులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు బీఅర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఉమాశంకర్ బరిలో నిలిచి తన ప్రచారాన్ని కోనసాగిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆశీస్సులు తనకున్నాయని బీఆర్ఎస్ పార్టీ టికెట్ తనకు కాయమని అశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా అభ్యర్థి ఉమాశంకర్ మాట్లాడుతూ 2 వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు వార్డు సభ్యుల మద్దతుతో విజయం సాధిస్తానన్నారు. వార్డులో సమస్యలు చాలా ఉన్నాయని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులే జరిగాయాన్ని... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఒక్క అభివృద్ధి పనులు చేపట్టిన దాకలాలు లేవని అన్నారు. జర్నలిజం లో తనకు ఉన్న అనుభవంతో అందోల్ జోగిపేట మున్సిపాలిటీలో తన 2 వ వార్డ్ ని అభివృద్ధి లో నెంబర్ వన్ వార్డ్ గా అభివృద్ధి చేసి చూపిస్తానని ధీమా వ్యక్తం చేసారు.

# 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఇనగాల

మేకార్తి దినపత్రిక




ఆదివారం హనుమకొండ జిల్లా అదాలత్ సెంటర్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరియు అనుబంధ సంఘాల నాయకులతో కలిసి వరంగల్ కూడా చైర్మన్,హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క పౌరులు ఓటు హక్కును అప్లై చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా కోరడం జరిగింది. హనుమకొండ హంటర్ రోడ్డులో నూతన వయూర ఓవర్సీస్ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.

# మృత్యువు కుటుంబాలను పరామర్శించిన పగడాల

మేకార్తి దినపత్రిక



ఆత్మకూరు మండల్ చౌలపల్లి గ్రామానికి చెందిన అదరసాని శాంతమ్మ గూడప్పాడు గ్రామానికి చెందిన ఎండి ఉస్మాన్ ఇటీవల మరణించగా నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు ఉప్పుగుళ్ల శ్రీకాంత్ రెడ్డి చౌలపల్లి గ్రామ సర్పంచ్ మొరే రాజేశ్వరరావు బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి 6వ వార్డ్ నెంబర్ కుక్క మూడి కిరణ్ బూత్ అధ్యక్షులు యాద కుమారస్వామి బాలరాజు మోరే సునీల్ కుక్కమూడి రాజు రమేష్ ఈసంపల్లి రాజు ఎండి బాషా మియా ఖలీల్ బూత్ అధ్యక్షులు కడబోయిన సునీల్ రెమిడి కార్తీక్ రెడ్డి ఊకంటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి

మేకార్తి దినపత్రిక



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం పోతంగల్ మండల కేంద్రంలో 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం తహసీల్దార్ గంగాధర్ ఆధ్వర్యంలో ఓటు నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ తహసీల్దార్ కార్యాలయం నుంచి ప్రారంభమై మండల కేంద్రంలోని ప్రధాన వీధుల ద్వారా బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా అధికారులు,సిబ్బంది, ప్రజలు ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,అర్హత కలిగిన ప్రతి పౌరుడు తప్పకుండా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. 18సం,, నిండిన యువత ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పొతంగల్ సర్పంచ్ కల్లూరి సంధ్య, హనుమన్లు,నయాబ్ తాసిల్దార్ హజీజ్ ఆర్ ఐ సయ్యద్ హుస్సేన్ గ్రామపంచాయతీ కార్యదర్శి యాదవ్ మరియు అంగన్వాడీ టీచర్లు జయశ్రీ, విజయ, ప్రమీల, జూనియర్ అసిస్టెంట్లు భూషణ్, వెంకటేష్, ముజాహిద్, మరియు పోలీసు బృందం, జి పి ఓ లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మా ఊరి రహదారికి మోక్షం ఎప్పుడు : గ్రామ ప్రజలు

**- కల్వర్టు నిర్మించాలని గ్రామస్తుల విన్నపం**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం బొమ్మనపల్లి గ్రామస్తుల రవాణా కష్టాలు అరణ్యారాధనగా మారాయి. చేదురుబాయి తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఈ రహదారిపై కల్వర్టు లేకపోవడంతో వర్షాకాలంతోపాటు అన్ని కాలాల్లో ప్రయాణం కొనసాగించడం ఇబ్బందికరంగా అయింది. రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనాల రాకపోకలు సాగించడం ప్రాణ సంకటంగా మారింది. ఎంతమంది సర్పంచులు మారిన ఎంత మంది అధికారులు మారిన రోడ్డు పరిస్థితి మాత్రం మారడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో చాలా ప్రమాదాలు జరిగాయి. అలాంటి ప్రమాదాలు జరగకుండా ఇప్పటికైనా అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చొరవ తీసుకొని ప్రభుత్వాన్ని నిధులు మంజూరు చేయించి రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని గ్రామ ప్రజలు,నాయకులు, కార్యకర్తలు విజ్ఞప్తి చేశారు.

# ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

మేకార్తి దినపత్రిక



జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం (ఈరోజు) జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో బి ఎల్ ఓ లకు నిర్వహించిన ముగ్గుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని కలెక్టర్ తెలిపారు. ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించే విధంగా బూత్ లెవెల్ అధికారులు రూపొందించిన అందమైన ముగ్గులు అందరి మన్ననలు పొందాయన్నారు. అదేవిధంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేసి అభినందించారు. చిన్న వయసులోనే ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగగలరని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్న బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓలు)కు అవసరమైన కిట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. అలాగే ఎన్నికల విధుల్లో ప్రతిభ కనబరిచి ఉత్తమ ఎలక్టోరల్ అధికారులుగా ఎంపికైన తాసిల్దార్లు, జిల్లా మాస్టర్ ట్రైనర్ కు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో సత్కరించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో భాగంగా వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్‌లను ప్రత్యేకంగా సన్మానించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యమని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహనను మరింత పెంచాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, తాసిల్దార్లు పుల్లయ్య, ధార ప్రసాద్, ఎన్నికల జిల్లా మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ, సంబంధిత శాఖల అధికారులు విద్యార్థులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లు, నూతన ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహార్ సమాజ ఏకత సభ

మేకార్తి దినపత్రిక



కొమురం భీం జిల్లాలో మహార్ సమాజం ఏకతా కొరకు మహార్ ప్రజా ప్రతినిధుల సన్మాన సభ ఏర్పాటు చేసి ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో కొమురం భీం జిల్లాలో ఇటీవల సర్పంచులుగా 19 మంది. ఉపసర్పంచులుగా 36 మంది వార్డ్ మెంబర్లుగా 156 మంది. ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కావడం జరిగినది. కుంరం భీం జిల్లాలో మహార్ సమాజము దాదాపు 40 శాతం మంది ప్రజలు. ప్రతి ఊర్లో మెజార్టీ ప్రజలు. గౌతమ బుద్ధుని శాంతి మార్గాన. అంబేద్కర్ గారి ఆలోచనల ప్రకారం. చైతన్యవంతమై నవ సమాజం కొరకు ఆలోచిస్తూ ముందుకు వెళుతున్నారు. గత దశాబ్ద కాలంగా అనేకమంది ఉన్నత చదువులలో రాణిస్తూ డాక్టర్లుగా. ఇంజనీర్లుగా. గ్రూప్ ఉద్యోగాల్లోనూ మరియు యుపిఎస్సి కలెక్టర్లు గాను ఉన్నత స్థానంలో చేరుతున్నారు. ఆదర్శంగా నిలుస్తున్నారు. స్థానిక. రాష్ట్ర. దేశ. విదేశాల్లో పేరుగాంచిన అనేక యూనివర్సిటీలో పై చదువుల కొరకు వెళ్లి ఆదర్శంగా నిలుస్తున్నారు. అనేకమంది ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారు. సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ ప్రాంతంలో మహార్ సమాజం 40 శాతం ప్రజలు ఉన్నారు. ఈ 40 శాతం మంది ప్రజలు ఏకతాటిపై వస్తే భవిష్యత్తులో రాజకీయ అధికారం దక్కించుకోవాలనే ప్రణాళికలతో సమాజాన్ని చైతన్యవంతులను చేస్తూ ఏకతాటిపై తీసుకువస్తూ ముందుకు వెళితే అనుకున్న లక్ష్యాన్ని చేరే అవకాశాలు దగ్గరలోనే ఉన్నాయి అనుటలో అతిశయోక్తి లేదు. అసెంబ్లీలో మన సమాజం నుండి. మన ప్రాంతం నుండి. మన వ్యక్తి ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహించినప్పుడే మన లక్ష్యాన్ని పూర్తి చేసిన వారమవుతాం. అప్పటివరకు మన ప్రయత్నాలు మనం చేస్తూ ముందుకు సాగుదాం . జిల్లా స్థాయి మహార్ ప్రజా ప్రతినిధుల సన్మాన కార్యక్రమం నిర్వహించుటలో ప్రధాన భూమిక పోషించిన జాడీ. శ్యామ్ రావు దాదా కి మరియు అంబేద్కరిస్ట్ రామ్ చందర్ దాదా కి ఈ కార్యక్రమము ఇంత ఘనంగా నిర్వహించుటలో ఆర్థిక సహకారాన్ని అందించిన. వారి అమూల్యమైన సమయాన్ని కేటాయించిన. ప్రతీ మహార్ కార్యకర్తలకు ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి హాజరైన సుమారు 500 మందికీ. 100 కేజీల చికెన్ మరియు 100 కిలోల బియ్యం అందించిన మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో ప్రధాన వ క్తగా రాజ్యాంగ పరిరక్షణ జాతీయ అధ్యక్షులు రేంజర్ల రాజేష్ కి మేము ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. అంబేద్కర్ గారు చెప్పినట్లు రాజ్యాధికారమే అన్ని సమస్యలకు పరిష్కారం కొమురం భీం జిల్లాలో మహార్ సమాజమంతా ఏకతతో ముందుండి నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్ణయించుకుని. ముందుకు వెళితే. అనుకొన్న లక్ష్యాన్ని సాధించుకోవచ్చు అని తెలుపుతూ. అందరికీ ప్రత్యేక జై భీములు మేడి. మేడి చరణ్ దాస్ అంబేద్కర్ రిస్ట్ ఎస్సీ ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# నందిగామ లో సుజనా ఫౌండేషన్ ను సందర్శించిన వన్ బిలియన్ లిటరేట్స్ నిర్వాహకురాలు సుధ

మేకార్తి దినపత్రిక

సుజనా ఫౌండేషన్ సేవలు సాధారణ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వన్ బిలియన్ లిటరేట్స్ నిర్వాహకురాలు సుధ అన్నారు ఎన్టీఆర్ జిల్లా నందిగామ రైతుపేట లో స్థానిక సుజనా ఫౌండేషన్ నిర్వహిస్తున్న కార్యాలయాన్ని ఆమె ఉపాధ్యాయుల తో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సుజనా ఫౌండేషన్ సేవలు సాధారణ మహిళలకు కంప్యూటర్ శిక్షణ ద్వారా ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సుజనా ఫౌండేషన్ కో - ఆర్డినేటర్ కొంగర దుర్గాప్రసాద్ రామ కిషోర్ హరీష్ విరజ కోమలి జ్యోతి తదితర శిక్షణ పొందే మహిళలు పాల్గొన్నారు



# జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఓటర్ అవగాహన కార్యక్రమం

మేకార్తి దినపత్రిక




గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రగతి మండల సమైక్య కార్యాలయంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శు క్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమైక్య అధ్యక్షురాలు గట్టు రాధిక అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ పాల్గొని మాట్లాడారు. ఓటును హక్కుతో పాటు విధి, బాధ్యతగా భావించినప్పుడే ప్రజాస్వామ్యంలో పౌరుల ఓటు క్రియాశీలకమవుతుందని ఆయన అన్నారు. పారదర్శక ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతి ఓటరు జవాబుదారిగా ఉండాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ కోఆర్డినేటర్ సురేష్ ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా సంఘ సభ్యులు "ఇందిరా మహిళా శక్తి -- ఓటర్ శక్తి" అనే నినాదంతో మానవహారం ఏర్పాటు చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమైక్య ఓబి సభ్యులు శారద, శిల్ప, పద్మావతి, రజిత, జయంతికతో పాటు సీఆర్పీలు కవిత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# దళిత నేతపై అధికార దౌర్జన్యం

**- అండగా నిలుస్తాం: కేటీఆర్**

మేకార్తి దినపత్రిక



వరంగల్ నగరంలోని బీఆర్ఎస్ పార్టీ 29వ డివిజన్ అధ్యక్షుడు, దళిత సామాజికవర్గానికి చెందిన కొడకండ్ల సదాంత్‌పై అధికార పక్షం రాజకీయ కక్షతో అక్రమ చర్యలకు పాల్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రంగా మండిపడ్డారు. భద్రకాళి ఆలయం సమీపంలోని ప్రైవేట్ స్థలంలో నివాసం, వ్యాపార అవసరాల కోసం నిర్మించుకున్న షెడ్డును ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా తెల్లవారుజామున మున్సిపల్ అధికారులు కూల్చివేయడం అధికార దౌర్జన్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ట్రేడ్ లైసెన్స్, లీజ్ అగ్రిమెంట్, కరెంట్ బిల్లులు వంటి అన్ని చట్టబద్ధ ఆధారాలు ఉన్నప్పటికీ ఈ విధ్వంసం జరిగిందని సదాంత్ వాపోయారు. బీఆర్ఎస్‌లో క్రియాశీలంగా పనిచేస్తున్న కారణంగానే స్థానిక ఎమ్మెల్యే, మేయర్ ఒత్తిడితో ఈ చర్యలు చేపట్టారని ఆరోపించారు. ఈ ఘటనపై స్పందించిన కేటీఆర్, దళిత కార్యకర్తను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకోవడం ప్రజాస్వామ్యానికి మచ్చ అన్నారు. బాధితుడి హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ న్యాయపరంగా, రాజకీయపరంగా పోరాడుతుందని, సదాంత్?కు పూర్తి అండగా నిలుస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# అంగరంగవైభవంగా రథ సప్తమి వేడుకలు

» సప్త వాహనాలను తిలకించేందుకు తిరుమలకు తరలిన భక్తజనం
» దాదాపు 3 లక్షల మంది భక్తులు తిరుమలకు రాక
» టీటీడీ కల్పించిన సౌకర్యాలపై భక్తుల నుండి ప్రశంసల వెల్లువ
» అనునిత్యం సౌకర్యాలను పర్యవేక్షించిన సీనియర్ అధికారులు
» టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు

**తిరుమల బ్యూరో జనవరి 25 నేటితరం**



తిరుమల, 2026 జనవరి 25: సూర్య జయంతిగా ప్రసిద్ధి చెందిన రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం తిరుమలలో మూడు లక్షల మందికి పైగా భక్తులు శ్రీవారి వాహన సేవలు తిలకించారని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు తెలియజేశారు. రథ సప్తమి వేడుకల సందర్భంగా చైర్మన్ టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్‌తో కలిసి మాడ వీధుల్లోని గ్యాలరీలను పరిశీలించి, భక్తులతో మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ టీటీడీ అధికారులు, విజిలెన్స్ విభాగం, జిల్లా పోలీసుల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేయడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వేడుకలను విజయవంతం చేసినట్లు చెప్పారు. అధికారులు, సిబ్బంది, పోలీసులు, జిల్లా యంత్రాంగం, శ్రీవారి సేవకులు, భక్తులందరికీ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

భక్తులకు టీటీడీ సాంబార్ రైస్, టమాటా రైస్, పెరుగు అన్నం, సుండలు, బాదం మిల్క్ తదితర 14 రకాల అన్నప్రసాదాలను నిరంతరంగా అందించింది. ఇందుకోసం ప్రత్యేకంగా 2,000 మంది సేవకులను అన్నప్రసాద వితరణకు, 750 మందిని తాగునీటి సరఫరాకు, మరో 250 మందిని భక్తుల రద్దీ నియంత్రణకు నియమించారు.

టీటీడీ బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ స్వయంగా భక్తులతో మాట్లాడి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

అన్నప్రసాదం, తాగునీరు, ఇతర సౌకర్యాల పట్ల భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు.

రథ సప్తమి ముఖ్యాంశాలు

మూడు లక్షల మందికిపైగా భక్తులు వాహన సేవలను తిలకించిన మూడు లక్షల మందికి పైగా భక్తులు

**– గ్యాలరీల్లోని భక్తులకు 14 రకాల అన్నప్రసాదాలు పంపిణీ**

గ్యాలరీల్లో మొబైల్ వాటర్ డ్రమ్స్ తో నిరంతరం తాగునీటి సరఫరా మాడ వీధుల్లోని గ్యాలరీల్లో భక్తులకు ఎండకు, వర్షానికి ఇబ్బంది కలగకుండా పందిళ్లు ఏర్పాటు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా వాహన సేవలను దర్శించిన భక్తులు

సుమారు 2,500 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బంది, పోలీసులు మరియు 3,500 మంది శ్రీవారి సేవకులు

భక్తులకు సేవలు56 కళారూపాల్లో 1,000 మందికిపైగా కళాకారులు కళారూపాలు ప్రదర్శన

**– భక్తుల కోసం నిరంతర మొబైల్ వైద్య సేవలు**

– సెక్టోరల్ అధికారులు, డిప్యూటేషన్ సిబ్బంది 24 గంటల పాటు సౌకర్యాలను పర్యవేక్షణ

కాగా టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి ఆదేశాల మేరకు, జేఈవో శ్రీ వీరబ్రహ్మం స్వయంగా సౌకర్యాల పర్యవేక్షణ చేపట్టారు. సీవీ ఽ ఎస్వో శ్రీ మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ శ్రీ సుబ్బరాయుడు కలిసి రద్దీని నిరంతరం పర్యవేక్షిస్తూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు.

ఎఫ్ఏడసీఏఓ శ్రీ బాలాజీ, సీఈ శ్రీ సత్యనారాయణ, డిప్యూటీ సిఎఫ్ శ్రీ ఫణికుమార్ నాయుడు, అదనపు ఎఫ్ఏడసిఏఓ శ్రీ రవిప్రసాద్, సీపీఆర్వో డాక్టర్ టి. రవి తదితర సీనియర్ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ప్రియుడు దక్కలేదన్న కక్షతో హెచ్ఐవీ ఇంజెక్షన్

» డాక్టర్ భార్యపై ప్రాణాంతక దాడి చేసిన నర్సు
» కర్నూలులో సభ్య సమాజాన్ని షాక్‌కు గురిచేసిన ఘటన



**కర్నూల్ జిల్లా ప్రతినిధి నేటితరం**

సినిమా కథను తలపించే ఓ భయానక ఘటన కర్నూలు జిల్లాలో చోటుచేసుకుంది. తెలంగాణ రాష్ట్రం ఇల్లెందులో జరిగిన యథార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన 'రాజు వెడ్స్ రాంబాయి' సినిమాలో చూపినట్లే, ప్రేమలో విఫలమైన ఓ మహిళ అసూయతో మరో మహిళ ప్రాణాలపైకి తెచ్చింది. అయితే సినిమాలో తండ్రి పాత్రలో జరిగిన ఘోరం ఇక్కడ ఓ నర్సు చేతుల మీదుగా జరగడం గమనార్హం.కర్నూలు జిల్లా మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 9వ తేదీన మధ్యాహ్నం ఓ మహిళా డాక్టర్ స్కూటీపై ఇంటికి వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్‌తో ఢీకొట్టారు. ఆమె కింద పడగానే అక్కడే ఉన్న ముగ్గురు మహిళలు, ఓ వ్యక్తి సాయం చేస్తున్నట్లు నటిస్తూ ఆటో ఎక్కిస్తామని చెప్పారు. అదే సమయంలో ఆ మహిళా డాక్టర్‌కు ఓ ఇంజెక్షన్ చేశారు. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు.

వెంటనే బాధిత వైద్యురాలు తన భర్తకు సమాచారం ఇచ్చి, తనపై విష ప్రయోగం జరిగిందని అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాలు, సెల్‌టవర్ లొకేషన్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఘటన సమయంలో నలుగురు వ్యక్తులు అక్కడ ఉన్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు.

పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుల్లో బీచుపల్లి బోయ వసుంధర అలియాస్ వేదవతి (కర్నూలు) ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తోంది. ఆమె గతంలో ఓ డాక్టర్‌ను ప్రేమించింది. అయితే ఆ డాక్టర్ ఆమెను కాకుండా మరో మహిళా డాక్టర్‌ను వివాహం చేసుకున్నాడు. దీంతో ప్రియుడు దక్కలేదన్న కక్షతో వసుంధర ఆ డాక్టర్ భార్యపై తీవ్ర ద్వేషం పెంచుకుంది.

ఈ క్రమంలో ఆమె బాధిత వైద్యురాలికి హెచ్ఐవీ సోకేలా ఇంజెక్షన్ చేయాలని పథకం రచించింది. ఇందుకు కొంగె జ్యోతి (ఆదోని), భూమా జశ్వంత్, భూమా శృతి (మంత్రాలయం)ల సహకారం తీసుకుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హెచ్ఐవీ బాధితుల నుంచి ఇతర నర్సుల సహాయంతో హెచ్ఐవీ వైరస్‌తో కూడిన రక్తాన్ని సేకరించి, దాన్ని ఇంజెక్షన్ రూపంలో బాధిత మహిళా డాక్టర్‌కు ఎక్కించినట్లు పోలీసులు వెల్లడించారు.


ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ శనివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ ఘటన సభ్య సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని, ఇలాంటి నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని పోలీసులు స్పష్టం చేశారు.

## 'మాతృభూమి'ని ప్రేమించే వారికి!

"దేశాన్ని తమకంటే ఎక్కువగా ప్రేమించే ప్రతి ఒక్కరికీ.." అంటూ 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' చిత్రబృందం 'మాతృభూమి' అనే గీతాన్ని విడుదల చేసింది. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. నిర్మిస్తున్న చిత్రమిది. చిత్రాంగద సింగ్ కథానాయిక. అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ పాటలో స ల్మాన్ ఓ వైపు యుద్ధభూమిలో సైనికుడిగా వీరత్వం ప్రదర్శించడంతో పాటు.. మరోవైపు కుటుంబ సభ్యులతో ప్రేమగా ఉండే సన్నివేశాలతో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. సమీర్ అంజన్



సాహిత్యమందించగా ఈ గీతాన్ని అర్జిత్ సింగ్, శ్రేయా ఘోషల్ ఆలపించారు. ఈ సినిమాని ఏప్రిల్‌లో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. 2020 జూన్‌లో గల్వాన్ లోయలో భారత్, చైనా జవాన్ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణలో మన సైనికులు కొందరు వీర మరణం పొందారు. ఈ సంఘటన ఆధారంగానే ఈ సినిమా రూపొందుతోంది.



## నాలాంటి వాళ్లకే ఇలా జరిగితే... కొత్త నాయికల పరిస్థితేంటి

బాలీవుడ్ నటి మౌనీరాయ్ ఇటీవల ఓ కార్యక్రమంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని పంచుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు. హరియాణాలో జరిగిన ఓ వేడుకలో కొందరు ఫొటోల పేరుతో తనపై వేధింపులకు పాల్పడ్డారని తెలిపారు. "కర్నాల్‌లో ఒక కార్యక్రమం జరిగింది. తాత వయసున్న ఇద్దరు అతిథుల ప్రవర్తన పట్ల నాకు అసహ్యం కలిగింది. వేదికపైకి వెళుతుండగా ఆ ఇద్దరు, వారి కుటుంబ సభ్యులు (పురుషులందరూ) ఫొటోల పేరుతో నా నడుముపై చేతులు వేశారు. వెంటనే 'సర్ దయచేసి మీ చేతులు తీయండి' అని చెప్పాను. అంతేకాదు స్టేజ్‌పై ఉండగా ఇద్దరు వ్యక్తులు అసభ్యకరమైన రీతిలో సైగలు చేస్తూ ఇబ్బంది పెట్టారు. వీడియోలు తీశారు. దీంతో ప్రదర్శనను అనుకున్న సమయానికన్నా ముందే ముగించేయాల్సి వచ్చింది. ఇంత జరిగినా వారి కుటుంబ సభ్యులుగానీ, కార్యక్రమ నిర్వాహకులుగానీ ఆపే ప్రయత్నం చేయలేదు. నాలాంటి వారికే ఇలా జరిగితే కొత్తగా పరిశ్రమలోకి వచ్చే అమ్మాయిల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించగలను. అక్కడ భరించలేని వారి ప్రవర్తనకు నాకు అవమానంగా అనిపించింది. ఈ ఘటనపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మేం నిజాయతీగా జీవనోపాధిని పొందేందుకు ప్రయత్నిస్తున్న కళాకారులం. నటులుగా కొన్ని వేడుకలలో భాగమవుతుంటాం. మేము వారి అతిథులమైనప్పటికీ మమ్మల్ని వారు ఇలా వేధిస్తారా"అంటూ తన ఆవేదనని ఇన్‌స్టా స్టోరీలో పోస్ట్ చేసింది మౌనీరాయ్?. గతేడాది 'సలాకార్' సిరీస్‌తో ప్రేక్షకుల్ని అలరించి... ప్రస్తుతం 'హై జవానీ తో ఇష్క్ హోనా హై'లో నటిస్తోంది మౌని. దీంతో పాటు చిరంజీవి ప్రధానపాత్రలో తెరకెకుతున్న 'విశ్వంభర'లో ప్రత్యేక గీతంలో ఆడిపాడనుంది.



## నాకు భయం లేదు నేనే విధ్వంసాన్ని

'రెడీ టు రోర్.. కింగ్' అంటూ బాలీవుడ్ అగ్రహీరో షారుక్ ఖాన్ నటిస్తున్న 'కింగ్?' సినిమా విడుదల తేదీని ప్రకటించింది చిత్రబృందం. ఈ ఏడాది డిసెంబరు 24న ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ఎక్స్‌లో అధికారికంగా వెల్లడించింది. ఈ సందర్భంగా 'నాకు భయం లేదు నేనే విధ్వంసాన్ని' అనే షారుక్ డైలాగ్ తో టైటిల్ ప్రకటన వీడియోను పంచుకుంది. ఈ సినిమాని సిద్ధార్థ్ ఆనంద్ తెరకెక్కిస్తున్నారు. 'పఠాన్' తర్వాత వీరిద్దరి కలయికలో వస్తోన్న మరో స్పై యాక్షన్ థ్రిల్లర్ చిత్రమిది. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్, మార్ఫ్లిక్స్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమాలో షారుక్ కుమార్తె సుహానా ఖాన్, దీపికా పదుకొణె, అభిషేక్ బచ్చన్ నటిస్తున్నారు.

## పాతబస్తీ 'జమాన'



సూర్య శ్రీనివాస్, సంజీవ్‌కుమార్ ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కుతున్న చిత్రం...'జమాన'. భాస్కర్ జక్కుల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తేజస్వి అడప నిర్మాత. సెన్సార్ కార్యక్రమాల్ని పూర్తి చేసుకున్న ఈ సినిమాని ఈ నెల 30న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. దర్శకుడు మాట్లాడుతూ "హైదరాబాద్ పాతబస్తీ నేపథ్యంలో సాగే కథ ఇది. నేటి యువతరం ఆలోచనలకి అద్దం పట్టే కథ, కథనాలతో, అనూహ్యమైన మలుపులతో ఉత్కంఠ రేకెత్తిస్తుంది" అన్నారు. కొత్తతరహా కథనం, ఎడిటింగ్? ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని నిర్మాత చెప్పారు. స్వాతి కశ్యప్, జారా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: జగన్?.ఎ, సంగీతం: కేశవ కిరణ్, కూర్పు: ఎం.ఆర్?.వర్మ.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com